## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



16లో.. జిల్లా కలెక్టర్ సి హెచ్. శివలింగయ్య

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 4, జులై, 2023 16 పేజీలు



# రూపు మారుతున్న రసాయనిక ఎరువుల బస్తా

**బస్తాలపై రాయితీ వివరాలు తప్పనిసరి**

**అక్రమాల అడ్డుకట్టకు చర్యలు**

**కేంద్రం ఆదేశాలతో అమల్లోకి..**

ప్రభాతవార్త-జనగామ

రసాయనిక ఎరువుల బస్తా రూపుమారింది. బస్తాపై ఉన్న వివరాలు మారాయి. దాంతో పాటే ఎరువు తయారీ చేయడానికి కంపెనీకి ఇచ్చిన రాయితీ ఎంత అనేది కూడా బస్తాపై ఇక నుంచి కనబడనుంది. ఎరువులు ఏవైనా సరే కంపెనీ ఏదైనా సరే బస్తా మాత్రం ఒకే రంగులో ఉండనుంది. ఏ రకానికి చెందిన రసాయనిక ఎరువు అన్న వివరాలు సైతం ఒకే రకమైన రంగుతో కనిపించనున్నాయి.




# పేదల ఆత్మ బంధువు కేసీఆర్




**గిరిజనుల బ్రతుకుదెరువునే పోడు భూములు**

**ములుగు జిల్లాను అగ్రగామిలో నిలుపుతాం**

**కేసీఆర్‌ను మళ్లీ సీఎంగా చేసేది ప్రజల బాధ్యత**

**కలెక్టర్, ఐటిడిఏ పీఓలే అభివృద్ధికి దోహదపడేది**

**గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్**

మేడారం ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల ఆత్మ బంధువు కేసీఆర్ అని వాళ్ల ప్రగతి కోసమే పాటు పడుతున్నారని గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మేడారంలోని ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య అధ్యక్షతన పోడు భూముల పట్టాల సమావేశం సోమవారం జరిగింది. ముఖ్యఅతిధిగా హాజరైన మంత్రి సత్యవతి రాథోడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి పేద ప్రజల కోసమే సీఎం కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారని అన్నారు.

## మానవ అభివృద్ధిలో ప్రభుత్వాలు వైఫల్యం

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి








# పేదల ఆత్మ బంధువు కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి..)

అంతేకాకుండా ఆదివాసీ గిరిజనులు కాయం కష్టం చేసిన పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని పోరాటాలు చేస్తున్నప్పటికి ఆ పోరాటమే ఫలితమే సీఎం కేసీఆర్ పోడు భూములకు పట్టాల పంపిణీ జారీ చేయడం జరిగింది అన్నారు. 75 ఏళ్ళ కల ఆదివాసీలకు నెరవేరిందని అన్నారు. ములుగు జిల్లాను ఆగ్రగామిలో నిలిపేందుకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. ఈ క్రమంలోనే ములుగు జిల్లాకు అధికంగా నిధులు కేటాయించారని అంతేకాకుండా ములుగు జిల్లాలో 7,675 మంది గిరిజనుల లబ్ధిదారులకు పట్టాలు వచ్చాయి అన్నారు. ఇంతేకాకుండా కొత్త పోడు భూములకు పట్టాలలో రైతుబంధు కూడా రెండు, మూడు రోజులలో జమ చేస్తున్నట్లు తెలిపారు. పేదల కోసం పాటు పడుతున్న సీఎం కేసీఆర్‌ను ప్రజలందరూ ఆశీర్వదించి తెలంగాణ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తేవడం ప్రజల బాధ్యత అన్నారు. అంతేకాకుండా తాడ్వాయి మండలంలోని కాటాపురం గ్రామంలో పేదలకు ఇళ్ళ స్థలాల పట్టాలను కూడా ఈ సందర్భంగా పంపిణీ చేశారు. తహసిల్దార్ ములుకనూరి శ్రీనివాస్ కృషి ఫలితంగానే ఇళ్ల స్థలాల పట్టాలను పేదలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఐటీడీఏ పీఓ అంకిత్, ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ములుగు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల కోసం అభివృద్ధికి దోహదపడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఆర్డిఓ రమాదేవి, అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, ములుగు ఓఎస్‌డి అశోక్‌కుమార్, ములుగు జెడ్పి చైర్మన్ బాడే నాగజ్యోతి, ములుగు జిల్లాలోని 5 మండలాల జెడ్పిటిసిలు, మేడారం సర్పంచ్ చీడెం బాబురావు, తుడెం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపాతి అరుణ్‌కుమార్, తుడెం దెబ్బ సేవా సమితి అధ్యక్షులు మాడి సాయిబాబా, ఏటూరునాగారం ఏఎస్పీ, పసరా సీఐ శంకర్, తాడ్వాయి ఎస్ఐ వెంకటేశ్వరరావు, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.






# గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## ఎంపిడివోకు సమ్మె నోటీసు ఇచ్చిన నడికూడ మండల గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు



**నడికూడ, ప్రభాతవార్త:**

గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్ల సాదనకు గ్రామపంచాయతీ తెలంగాణ రాష్ట్ర జేఏసి కమిటి పిలుపు మేరకు ఈ నెల 6 వ తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగుతున్నట్లు నడికూడ మండలంలోని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు నడికూడ ఎంపిడివో రాజేంద్రప్రసాద్‌కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. మల్టీపర్పస్ విదానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలి, కనీసం వేతనం 19500 ఇవ్వాలి, కారోబార్‌లకు, బిల్‌కలెక్టర్‌లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలి, అర్హులందరికి ప్రమోషన్ కల్పించాలి, ఇన్సూరెన్స్ 2లక్షల నుండి 5 లక్షలకు పెంచాలి, సిబ్బందికి ఇఎస్ఐ, పిఎఫ్ ఇవ్వాలి బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలనే డిమాండ్లను సమ్మె నోటీసులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు పల్లె రామన్న, సిఐటి జిల్లా అద్యక్షులు జేఏసి మండలాద్యక్షులు పర్శ భాస్కర్, ప్రధానకార్యదర్శి మామిండ్ల రమేష్, బోగం రమేష్, బస్సా రాజు, విజయ్, వెంటేశ్వర్లు, రాజేష్, శంకర్, చిరంజీవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రూపుమారుతున్న రసాయనిక ఎరువుల బస్తా

మొదటి పేజీ తరువాయి

**కంపెనీలతో సంబంధం లేకుండా బస్తాలన్నీ ఒకే రంగులో...**

కేంద్రం ద్వారా రాయితీలు పొంది ఎరువులను డీలర్లకు సరఫరా చేసే ఏ కంపెనీ అయినా సరే ఈ విధానం అమలు చేయాల్సిందేనని కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. దీంతో వానాకాలం సీజన్‌కు సంబంధించి కంపెనీలు ఎరువుల డీలర్లకు మునుపటిలా కాకుండా ఎరువుల బస్తాను విభిన్నమైన రంగులో ముద్రించి సరఫరా మొదలుపెట్టాయి. బస్తాపై రాయితీ వివరాలు పెద్ద అక్షరాలతో కనిపిస్తున్నాయి. కంపెనీల పేరు, సింబల్ సైజు బాగా తగ్గింది. పైగా ఆవివరాలు బస్తా ఎగువన కాకుండా దిగువన ముద్రించి ఉన్నాయి. బస్తా మధ్యలో ప్రధానమంత్రి భారతీయ జన్ ఉర్వార్ పరియోజన అని ముద్రించి ఉంది. కంపెనీల బస్తాలన్నీ దాదాపుగా ఒకేలా ఉండనున్నాయి. కంపెనీలతో సంబంధం లేకుండా యూరియా బస్తాలన్నీ ఒక రంగులో, డిఏపి బస్తాలు మరో ప్రత్యేక రంగులో మార్కెట్‌లోకి వచ్చాయి.

**గతేడాదే నిర్ణయం తీసుకున్నా ఈ ఏడాది అమల్లోకి..**

వివిధ కంపెనీలు ఎరువుల రాయితీ పొంది నిర్ధేశిత కాకుండా అధిక ధరలకు విక్రయిస్తూ వస్తున్నాయి. దీన్ని గుర్తించి కే ంద్రం కంపెనీలు పాల్పడుతున్న అక్రమాలను అరికట్టేందుకు ఎరువుల బస్తాలను ఇలా కొత్తడిజైన్‌లోకి తీసుకొచ్చింది. గతంలో కంపెనీలు తమ పేరుతో ఎరువుల బస్తాలపై ముద్రణను ప్రచారంగా వాడుకొనేవి. రాయితీ వివరాలు ఎక్కడా కనిపించేవి కావు. వివిధ ఎరువులను అధిక ధరలకు మార్కెట్‌లో రైతులకు విక్రయిస్తూ వచ్చాయి. దానికి ఈవిధానం వల్ల పూర్తిగా కళ్లెం పడనుందని వ్యవసాయ శాఖ అధికారులంటున్నారు. కంపెనీల అక్రమాల కారణంగా ఎరువుల సబ్సిడీ అందక రైతులు తీవ్రంగా ఎళ్లుగా నష్టపోతున్నారు. దీన్ని గుర్తించిన ప్రభుత్వం గతేడాదే నిర్ణయం తీసుకున్నా ఈ ఏడాది అమల్లోకి తెచ్చింది.

**విక్రయాల్లో అక్రమాలకు అడ్డుకట్ట..**

అన్ని ఎరువుల బస్తాలు ఒకే రంగులో ఉండటం, వివరాలన్నీ బస్తాపై ముద్రించి ఉండటం ముఖ్యంగా రాయితీ వివరాలు ఉండటం వల్ల విక్రయాల్లో అక్రమాలకు అడ్డుకట్టపడనుంది. దాంతోపాటే కంపెనీలు సైతం కచ్చితంగా ధరల నియంత్రణ పాటించక తప్పని పరిస్థితి ఉంటుంది. ఈ వానాకాలం నుంచే బస్తాలన్నీ ఒకే రంగులో అందుబాటులోకి వచ్చాయి. కొన్ని కంపెనీల వద్ద స్టాక్‌లు నిల్వ ఉండటం వల్ల వాటి విక్రయాలు పూర్తి కాగానే కొత్తగా తయారయ్యే ప్రతి ఎరువు బస్తా ఇక ముందు కొత్తగా అమల్లోకి వచ్చిన నిబంధనల ప్రకారమే మార్కెట్‌లో కనిపించనుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

# క్షతగాత్రులకు అపోలో ఎన్ఎస్ఆర్‌లో ఉచిత వైద్యం

**పరకాల, జులై 3, ప్రభాతవార్త**

బస్సు ప్రమదంలో గాయాలైన క్షతగాత్రులకు ఆరేపల్లి వద్ద ఉన్న అపోలో ఎన్ఎస్ఆర్ ఆస్పత్రిలో ఉచిత వైద్యం అందించారు. సోమవారం దామెర మండలంలోని సైలనిబాబా దర్గా సమీపంలో పరకాల డిపోకు చెందిన ఆర్టీసి బస్సులను లారీ డీకొంది. ఈ ప్రమాదంలో 20మందికి పైగా క్షతగాత్రులయ్యారు. వారిని అపోలో ఎన్ఎస్ఆర్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆ సమయంలో స్పెషలిస్టులైన వైద్యులు అక్కడే ఉన్నారు. సత్వరమే వారికి చికిత్స అందించి ప్రాణ ప్రాయం నుంచి రక్షించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఆర్ గ్రూప్ అధినేత వైద్యులను, సిబ్బందిని అభినందించారు. ఈ మేరకు క్షతగ్రాతుల కుటుంబ సభ్యులు ఆస్పత్రి వైద్యులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

**పరకాల, జులై 3, ప్రభాతవార్త:**

గురుపౌర్ణమి వేడుకలు సోమవారం పరకాలలో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని షిరిడి సాయిబాబా మందిరంలోనూ సత్యసాయిబాబా మందిరాల్లో ఉదయాన్నే బాబాకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి విశేష పూజలు నిర్వహించారు. తొలుత బాబాకు పంచామృతాలతో క్షీరాభిషేకం నిర్వహించి అనేక మంది భక్తులు పూజలు నిర్వహించారు. గురుపౌర్ణమి విశిష్టతను స్థానిక పూజారి, కాటూరి రామకృష్ణచార్యులు వివరించారు. ఈ కార్యక్రమాల్లో మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

# ప్రధాని సభను విజయవంతం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

**పరకాల, జులై 3, ప్రభాతవార్త**

ఈ నెల 8న వరంగల్‌లో జరిగే బిజెపి బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ హాజరవుతున్న సందర్భంగా పరకాల నియోజకవర్గం ప్రజలు భారీ సంఖద్యలో పాల్గొని విజయవంతం చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకులు మొలుగూరి బిక్షపతి పిలుపునిచ్చారు. సోమవారం పరకాల పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి హాజరై మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచ నలుమూలలో పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ ఈ నెల 8వ తేదిన హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్‌లో జరిగే మహాసభకు విచ్చేస్తున్నారని ఆ సభను విజయవంతం చేసేందుకు బిజెపి కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, ప్రతి ఒక్కరు ప్రజలను తరలించి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఆర్పి జయంతిలాల్, కౌన్సిలర్, కొలనుపాక భద్రయ్య, ప్రధాన కార్యదర్శి కుక్కల విజయ్, ఉపాధ్యక్షుడు సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మాజీ సర్పంచ్ సిరంగి సతీష్, సీనియర్ నాయకులు దుబాసి వెంకటస్వామి, మంతెన సంతోష్, మెంతుల సురేష్, మారేడుకొండ భాస్కరాచారి, దంచనాల సత్యనారాయణ, ఆకుల రాంబాబు, పైన రంజిత్, మరాటి నర్సింగ్, బలభద్ర రాజు, బండారి కృష్ణ, బొచ్చు సంపత్, చెరిపల్లి సునీల్, కానుగుల గోపి, కక్కు రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు అందించిన ఎస్ఎంసి చైర్మన్

**రాయపర్తి, జులై 3, ప్రభాతవార్త**

మండలంలోని మైలారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బిక్షపతి విద్యార్థులకు పదివేల రూపాయల విలువగల భోజన ప్లేట్లు, పెన్నులు, ఎక్సైజ్ పేపర్లు బ్లాక్ బోర్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఎస్సెస్సీ 2002కి పూర్వ విద్యార్థుల సహకారంతో ఆ పాఠశాల విద్యార్థులకు తోడ్పాటు అందిస్తూ సేవలందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రాథమి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ సర్పంచ్ లేతాకుల సుమతియాదవ్‌రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మిషన్ భగీరథ నీరు రాక ఇబ్బందులు

## బిజేపి మండల ప్రధాన కార్యదర్శి మేడిపల్లి పూర్ణచందర్

**మహముత్తారం, జూలై 3, ప్రభాతవార్త**

మహముత్తారం మండలకేంద్రంలోని నేతకాని వాడ ప్రజలకు గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీరు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నట్లు బిజెపి మహముత్తారం మండల ప్రధాన కార్యదర్శి మేడిపల్లి పూర్ణచందర్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు.

అధికారులు వెంటనే స్పందించి త్రాగునీటి సమస్యను పరిష్కారం చేయాలని కోరరాఉ. లేనియెడల త్రాగునీటి సమస్యపై ధర్నా నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు.

# పక్క జిల్లాలకు సన్నబియ్యం

## - ఈ జిల్లాకు దొడ్డుబియ్యమా?

## సివిల్ సప్లయ్ డిఎంకు డీలర్ల వినతి

**పరకాల, జులై 3, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లాకు సన్నబియ్యం సరఫరా చేస్తూ హన్మకొండ జిల్లాకు దొడ్డు బియ్యం పంపించడం ఏమిటని సివిల్ సప్లయ్ డీఎంకు పరకాల ప్రాంత రేషన్ డీలర్ల సంఘం వినతిపత్రం సోమవారం సమర్పించి తమకు కాంట్రాక్ట్ బియ్యం ఇవ్వాలని అది కూడా సన్నబియ్యం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మంగళవారం నుంచి కాంటా పెట్టి ఆరు మండలాలకు బియ్యం సరఫరా చేస్తామని డిఎం హామీ ఇచ్చారు. డిఎంను కలిసిన వారిలో పరకాల మండల అధ్యక్షులు చందుపట్ల రాజేందర్‌రెడ్డి, శాయంపేట అధ్యక్షులు సామల మల్లయ్య, ఆత్మకూరు మండల అధ్యక్షులు వంగర వాణి, రామరాజు, దామెర మండల అధ్యక్షులు జి.ప్రేమరావు, నడికూడ అధ్యక్షులు గడ్డం సర్వేశం, కమలాపూర్ అధ్యక్షులు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# సికిల్‌సెల్ స్క్రీనింగ్ ప్రారంభం



**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:** సికిల్ సెల్ స్క్రీనింగ్‌ను సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మెడబోయిన అశోక్, స్థానిక వైద్యాధికారి శ్రీకాంత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. మండలంలోని 18 సంవత్సరాల లోపు గల ఎస్టీ పిల్లలకు సైకిల్ సెల్ పరీక్షను వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డాక్టర్లు, సిబ్బంది 5 రోజులపాటు నిర్వహిస్తారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్క చిన్నారికి ఈ పరీక్షలకు చేసుకొనేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించాలని కోరారు. వ్యాధి బారిన పడిన రోగుల వివరాలను గోప్యంగా ఉంచబడుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందకుండా తమ పిల్లలకు తప్పనిసరిగా స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించేందుకు ముందుకు రావాలని కోరారు. సోమవారం మండల కేంద్రంతో పాటు పాలంపేట, నల్లగుంట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 40 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించగా అందరికీ నెగిటివ్ వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిత, డాక్టర్ చందన, సిహెచ్‌ఓ సదానందం, పిహెచ్‌ఎన్ శోభ, ఎల్‌టి కృష్ణ, ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, పెండ్యాల సత్యేంద్రం, ఏఎన్‌ఎంలు అనురాధ, స్వప్న, స్వర్ణలత, కనకలక్ష్మి, ఆశా కార్యకర్తలు మాధవి, సరోజన, కవిత, ఇందిరా, సౌజన్య, లలిత, సరిత సంధ్య పాల్గొన్నారు.

## రాభోయేది బిజెపి ప్రభుత్వమే



**నల్లబెల్లి, జులై 3, ప్రభాతవార్త**

2024వ సంవత్సరంలో అటు కేంద్రంలో మరోమారు రాష్ట్రంలో రాభోయేది సుస్థిర ప్రభుత్వం సమర్థ పాలన కలిగిన బిజెపి ప్రభుత్వమేనని నంద్యాల జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బోయ బాలకృష్ణ పేర్కొన్నారు.మండలంలోని సోమవారం మేరా బూత్ సబ్సే మజూద్ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి, జేబీ నడ్డా ఆదేశాల మేరకు రంగాపురం, ధర్మరావుపల్లి, బోల్లోనిపల్లి, నందిగామ, రేలకుంట, లెంకాలపల్లి గ్రామాలలోని బూత్‌లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బిజెపి కార్యకర్త రాభోయే ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటు కోసం సైనికుడిలా పనిచేసి ముందుకు రావాలన్నారు. రాష్ట్రంలోని కుటుంబ పాలనకు చరమ గీతం పాడటంతో పాటు అవినీతికి చిరునామా మారిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి రాకుండా చేయడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంలా అధికారంలోకి రావడానికి కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జులు, మామిండ్ల ఐలయ్య, వేముల రాజు, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుల ప్రణీత్, మంచాల సోహన్, ఆయా బూత్‌ల అధ్యక్షులు కర్ణాకర్‌రెడ్డి, రమేష్, నారాయణ, శ్రీనివాస్, అశోక్‌రావు, రవి, సుధాకర్, మొగిళి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కారు అదుపుతప్పి వ్యక్తి మృతి



**మహబూబాబాద్, జూలై 3, ప్రభాతవార్త**

కారు అదుపుతప్పి వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం ఉదయం జిల్లాకేంద్రం శివారులో చోటుచేసుకుంది. ఎస్సై కథనం ప్రకారం వరంగల్ నుండి భద్రాచలంకు వెళ్తున్న తండ్రి కొడుకులు జ మాండ్లపల్లి ఏరు సమీపంలో కుక్కను తప్పియబోయి బోల్తాపడడంతో తండ్రి,కొడుకులకు గాయాలు అవడంతో జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తండ్రి మరణించాడు. మృతునికి 55సంవత్సరాలు. కుమారుడు అరవింద్ పిర్యాదు మెరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై తెలిపారు.

## ప్రభుత్వం గుర్తించిన విత్తనాలనే వాడాలి

**నర్సంపేట, జులై 3, ప్రభాతవార్త**

రైతులు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి విడుదల చేసిన విత్తనాలనే వాడాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ రీజనల్ మేనేజర్ పి.రఘు అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో రైతులకు మేలైన విత్తనాలను అందించాలనే లక్ష్యంతో విత్తన రకం ద్వారా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ రైతులు ప్రైవేటు దుకాణాలకు పోయి ఇష్టం వచ్చిన రీతిలో విత్తనాలను కొనుగోలు చేయకూడదని ప్రభుత్వం ఆధ్వర్యంలో విత్తన సంస్థ గుర్తించిన విత్తనాలను వాడి అధిక దిగుబడులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడ్ ఆఫీసర్ పి.నాయక్, వ్యవసాయాధికారికి కృష్ణకుమార్, ఏఈవో అశోక్‌లు పాల్గొన్నారు.

## దుగ్గొండిలో మహాఅన్నదాన కార్యక్రమం



**దుగ్గొండి, జులై 3, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం సాయిబాబకు పూజలు చేశారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పిల్లాపాపలు చల్లంగా ఉండాలని సాయిబాబకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తోకల నర్సింహారెడ్డి, ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్, యాదగిరి సుధాకర్, సుమన్, జక్కుల రాజమౌళి, రాజు, యాదగిరి మధు, దేవుల్లపల్లి సదానందం, కాగా మండలంలోని నాచినపల్లి గ్రామంలో సత్యనారాయణస్వామి ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ వ్రత పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, పుచ్చకాయల బుచ్చిరెడ్డి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెనోటీసును అందించిన జీపీ సిబ్బంది



**చెన్నారావుపేట, జులై 3, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లోని పని చేస్తున్న సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం జులై 6 నుండి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఇందుకు అనుగుణంగా చెన్నారావుపేట మండల జీపీ సిబ్బంది కార్మిక జేఏసీ తరుపున సోమవారం ఎంపిడివో భారతి ఎంపివో శ్రీధర్‌రాజుకు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా జిపి సిబ్బంది కార్మిక సంఘం అధ్యక్షుడు దూడయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12769 గ్రామ పంచాయతీల్లో సుమారు 50వేల మంది సిబ్బంది వరకు పని చేస్తున్నారని వారిని పర్మినెంట్ చేయడంతో పాటు కనీస వేతనాలు ఇవ్వాలని అన్నారు. పిఆర్‌సిలో నిర్ణయించిన ప్రకారం జీపీ సిబ్బందికి 19000 రూపాయలు చెల్లించాలని, అర్హులైన కారోబార్, బిల్ కలెక్టర్లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోషన్ కల్పించాలని తదితర డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును ఎంపిడివోకు అందించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు దాటిన జీపీ సిబ్బంది సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం జీపీ సిబ్బంది కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అవోక్, సురేష్, రాజు, యాకుబ్, పాషా, అంకూష్, మదు, వెంకట్‌రెడ్డి, బిక్షపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణయ్య హత్యకేసులో మరో ఇద్దరి రిమాండ్

**బచ్చున్నపేట, జూలై 3 ప్రభాతవార్త :**

మండలంలోని పోచన్నపేటకు చెందిన రిటైర్డు ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్య హత్యకేసులో మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లు జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన బచ్చున్నపేటలో నర్మెట సీఐ నాగబాబుతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ రామకృష్ణయ్యను చంపడానికి వేసిన పథకంలో కుట్ర పన్ని హత్యకు సహకారం అందించిన గోపాల్‌నగర్‌కు చెందిన పస్తం ధర్మయ్య, పస్తం జగన్నాథంలను సోమవారం అరెస్టుచేసి రిమాండ్‌కు పంపించినట్లు వెల్లడించారు. ఈ కేసులో మరింత విచారణ జరుపుతున్నామని, నిందితులు ఎంతటి వారైనా చట్టానికి సమానమేనని తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## త్రిపుల్‌ఐటీలో అర్హత సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు





**నల్లబెల్లి, జులై 3, ప్రభాతవార్త**

బాసరా త్రిపుల్ ఐటిలో మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ సెకండరీ పాఠశాల బాలికలు ఇద్దరు, మేడపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి అర్హత సాధించారు. మండల కేంద్రానికి చెందిన సెంకడరీ పాఠశాల విద్యార్థులు కే.శ్రీవల్లి, ఈ.నవ్యతో పాటు మేడపల్లి ప్రభుత్వ సెకండరీ పాఠశాల విద్యార్థి భూక్య అఖిల్‌లు ఈ త్రిపుల్ ఐటిలో అర్హత సాదించడంతో ఆయా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.రామస్వామి, అనూరి రామచంద్రు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు నానబోయిన రాజారాం, లావుడ్య తిరుపతి, చింతపట్ల సురేష్‌లు, అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయికి మించి వసతుల కల్పన ఉండి అనుభవం, అంఖిత భావం, అర్హత కలిగిన ఉపాధ్యాయుల భోదన ఉంటుందని దీనిని విద్యార్థులు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మన అందరి బాధ్యతని రాభోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎక్కువ అవకాశాలు లభిస్తాయని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

**గూడూరు, జూలై 3, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో గాయపడి వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని చిర్రకుంటాతండ శివారు కోయగూడెంకు చెందిన చింత వీరస్వామి (45) మృతి చెందినట్లు ఎస్ఐ దిలీప్ తెలిపారు. సుతారి మేస్త్రీ పని చేసే వీరస్వామి రెండు రోజుల క్రితం మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో తన పనులు ముగించుకొని తన ద్విచక్రవాహనంపై ఇంటికి వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగిందని, మార్గమధ్యంలోని ముసలమ్మ బాడువా వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పిపడిపోగా వీరస్వామి గాయపడ్డాడని, వెంటనే అతడికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి ఆ తర్వాత మెరుగైన వైద్యం కొరకు వరంగల్ తరలించారని తెలిపారు. భార్య ఎల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## సభను విజయవంతం చేయాలి

**నర్సంపేట, జులై 3, ప్రభాతవార్త**

ఈ నెల 8వ తేదిన వరంగల్‌లో జరగభోయే దేశ ప్రధాని నరేంద్రమోడీ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. భారతప్రధాని నరేంద్రమోడీ పర్యటన వరంగల్లో జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం ఈ నెల 8న జరగభోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సూచనలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి నియోజకవర్గ కన్వీనర్ వడ్డపల్లి నరసింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్రం ఇంచర్జి తదితరులు పాల్గొన్నారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635, Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Paddy MTU 1010,MTU 1001,MTU 1064, IR 64, IR 64 DRT-1, CO51 and Kodo Millet Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from website **https://indiaseeds.enivida.com from 04.07.2023, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 26.07.2023 till 14.00 hrs. and the date of opening technical bid is 26.07.2023 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

No. 1(23)/Mktg/NSC-HYD/2023-24/
Date: 03.07.2023

**Regional Manager**
**National Seeds Corporation**
**Secunderabad**

# కాటారం వార్త

# బ్యాంకు సిబ్బంది మనోభావాలను దెబ్బతీయవద్దు

**-రైతుబంధు డబ్బులకు ఇంటెన్షల్‌గా లాక్ పెట్టలేదు**

**-టిజిబి బ్యాంకు మేనేజర్ తిప్పనపల్లి సంతోష్**



మహాముత్తారం, జూలై 3, ప్రభాతవార్త

బ్యాంకు సిబ్బంది మనోభావాలను దెబ్బతీసేలా కొంతమంది కులాన్ని అడ్డు పెట్టుకొని ప్రయత్నం చేస్తున్నారని, ఇలాంటి చర్యలు సరికావని టిజిబి బ్యాంకు మహాముత్తారం శాఖ మేనేజర్ తిప్పనపల్లి సంతోష్, ఫీల్డ్ అధికారి రోహన్ రావు అన్నారు. సోమవారం బ్యాంకు సిబ్బందితో కలిసి వారు మాట్లాడారు. నాలుగు రోజుల క్రితం కొంతమంది వినియోగదారులు బ్యాంక్‌కి వచ్చి రైతుబంధు డబ్బులు ఇవ్వడం లేదని, కొత్త రుణాలు ఇవ్వటం లేదని, లోన్‌రికవరీ ఎందుకు అడుగుతున్నారనే విషయాలపై చర్చించడానికి వచ్చి వాటికి వివరణ ఇచ్చిన పట్టించుకోకుండా చెడు ఉద్దేశ్యంతో పెద్ద గుంపులో గొడవ చేస్తూ బ్యాంకు ముందు ధర్నా చేస్తామని బ్యాంక్ సిబ్బందిని, వినియోగదారులను ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. బ్యాంకుకు వచ్చే కస్టమర్ ఎవరూ వస్తారో వారు వారి సమస్యను పరిష్కరించుకోకుండా కులం అనే అంశాన్ని చేకూర్చి చిత్రీకరించడం సరికాదన్నారు. రైతుబంధు డబ్బులకు బ్యాంకు ఎప్పుడు కూడా ఇంటెన్షనల్‌గా లాక్ పెట్టలేదని, ఎవరైతే మొండి బకాయిలు ఉన్నాయో, బ్యాంకుకు వాటికి ఆటోమెటిక్‌గా వారియొక్క ఎస్‌బి అకౌంట్‌కి లాక్ ఉంటుందని తెలిపారు. అలాంటి అకౌంట్‌లో కొన్ని అకౌంట్‌లో రైతు బంధు పడుతుంది ఎవరైతే అందులో రైతుబంధు పడిందని బ్యాంకుకు వస్తారో లేదంటే బ్యాంకుకు ఇన్ఫర్మేషన్ తెలుస్తుందో వెంటనే వారికి ఆయొక్క రైతుబంధు అమౌంట్‌ను ఇప్పించడం జరుగుతుందన్నారు. కేవలం కొంతమంది కస్టమర్లు వారి రుణాన్ని ఇంట్రెస్ట్ కట్టుకొని రెన్యూవల్ చేసుకోవాలని అనుకుంటారో వారి దగ్గరి నుండి ఓచర్ తీసుకొని మాత్రమే రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్క అంశాన్ని ఏదో ఒకదానిని రిలేట్ చేసి బ్యాంకు గౌరవాన్ని చెడుపాలు చేసే ధోరణిని మానుకోవాలని కోరారు. ఈసమావేశంలో వారితో పాటు క్యాషియర్ లక్ష్మణ్, అకౌంటెంట్ సాయిరాం పాల్గొన్నారు.



## ధరణి ఫోర్టల్‌లో నమోదు చేసి పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించాలి..

**-రైతులతో కలిసి కలెక్టర్‌కు విన్నవించిన సర్పంచ్ అశోక్**

కాటారం, జూలై 3, ప్రభాతవార్త

కాటారం మండలంలోని ధన్వాడ శివారులోని శంకరాంపల్లి రైతుల భూములను పార్ట్-బి లో ఉన్న అసైన్డ్ భూములకు పట్టాలు ఇప్పించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను సోమవారం శంకరాంపల్లి సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్ సంబంధిత రైతులతో కలిసి వినతిని అందజేసినట్లు తెలిపారు. ధన్వాడ శివారులో గల సర్వే నంబర్ 189లో 196ఎకరాలు, 279సర్వే నంబర్‌లో 342ఎకరాలు, 222నుండి 245సర్వే నంబర్ వరకు సుమారుగా 30ఎకరాలు ఇట్టి విస్తీర్ణంలో గల రైతులకు పార్ట్-బి లో పెట్టి ధరణి ఫోర్టల్‌లో లేనందు వలన రైతుబంధు, రైతు భీమా, పండించిన పంటలకు ఐకేపి, సిసిఐకి అమ్ముకోవడానికి తీవ్ర ఇబ్బందుల పాలు అవుతున్నట్లు కలెక్టర్ దృష్టికి వినతి ద్వారా తీసుకు వచ్చారు. గ్రామంలో రైతులు సుమారుగా ఇట్టి విస్తీర్ణంలో 200మంది రైతులు నష్టపోతున్నరన్నారు. కావున ఇట్టి విస్తీర్ణాన్ని మోకాపై సర్వే చేయించి, ధరణి ఫోర్టల్‌లో నమోదు చేసి పట్టాదార్ పాస్‌పుస్తకాలు ఇప్పించాలని శంకరాంపల్లి రైతులు, శంకరాం పల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం కోరినట్లు ప్రకటించారు. ఈకార్య క్రమంలో సర్పంచ్ అశోక్‌తో పాటు సంబంధిత రైతులు పాల్గొన్నారు.

## కనుకునూర్‌లో వైద్య శిబిరం ఏర్పాటు

**-30మందికి వైద్య పరీక్షలు చేసిన వైద్య సిబ్బంది**

మహాముత్తారం, జూలై 3, ప్రభాతవార్త



మండలంలోని కనుకునూర్‌లో గ్రామంలో వైద్య శిబిరంను నిర్వహించినట్లు వైద్యులు డాక్టర్ సందీప్, డాక్టర్ మమత సోమవారం తెలిపారు. గ్రామంలోని మొత్తం 30మందికి ఓపి చూసి మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఇంటికి తరిగి కాచి చల్లార్చిన నీరు త్రాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా యామన్‌పల్లి, పెగడపల్లి, కనుకునూర్ గ్రామాల్లోని విద్యార్థులకు సికిల్ సెల్ పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 106మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కాగా అందరికి నెగటివ్ వచ్చినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమాలలో వైద్యులతో పాటు ఏఎన్ఎంలు సూర్యకళ, భూలక్ష్మీ, ముంజుల, సులోచన, హెల్త్ అసిస్టెంట్ రవీందర్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాటారం, జూలై 3, ప్రభాతవార్త

132కేవి సబ్ స్టేషన్‌లో మరమ్మతులు అలాగే మల్హర్‌రావు మండలంలోని వల్లెంకుంట, తాడిచర్ల 33కేవి లైన్ మరమ్మతుల దృష్ట్యా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని విద్యుత్ అధికారులు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు కాటారం, కొయ్యూర్ సబ్ స్టేషన్ల పరిధిలోని ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని తెలిపారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**-పెద్ద ఎత్తున హాజరైన భక్తులు**

**-ఆలయంలో మహా అన్నదానం**



గణపురం, జూలై 3, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ కాగడ హారతి సాయినాధుడికి మంగళస్నానం సంస్థాన పూజల మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం అష్టోత్తర శతనామార్చన సహస్రనా మార్చనలు మధ్యాహ్న హారతి నిర్వహిం చారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు వినయ్ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా ఆలయంలో ఆలయ ధర్మకర్తలు గండ్ర సత్యనారాయణ రావు పద్మ, గండ్ర ఆగమారావు అమృతమ్మ, దుగ్యాల వెంకటనారాయణ రావు స్వరూప, దుగ్యాల అజ్వాన్ ప్రసాద్ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణలో మహ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా శ్రీ లక్ష్మీ బుక్ స్టాల్ మురళి అనిత, పవనసుత్ సెల్ వరల్డ్ ఆరేళ్మి ఓంకార జ్యోతి, సింగరేణి కార్మికుడు గడ్డం సంతోష్ స్వాతి దంపతులు అన్నదాన కార్యక్రమానికి బియ్యం అందజేశారు. మహ అన్నదాన కార్యక్రమానికి ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై గురు పౌర్ణమి వేడుకలను విజయవంతం చేశారు.



## పాఠశాల విద్యార్థులకు రక్త పరీక్షలు

కాటారం, జూలై 3, ప్రభాతవార్త

కాటారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థినీ, విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ సికిల్ సెల్ అనీమియా నిర్మూలనలో భాగంగా సోమవారం రక్త పరీక్షలు నిర్వహించినట్లు కాటారం పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక తెలిపారు. 289మంది విద్యార్థులకు స్ర్కీనింగ్ చేయగా అందరికీ నెగటివ్ వచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమం ఈనెల 21వరకు జరుగుతుందని అన్నారు. కావున ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ఆశాలు, ఆయా పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు చెక్కుల పంపిణీ



మల్హర్‌రావు, జూలై 3, ప్రభాతవార్త

మండలంలోని నాచారం, అన్సాన్‌పల్లి గ్రామాల్లో అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం చెక్కులను సోమవారం జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్, ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. నాచారం గ్రామంలో 114, అన్సాన్‌పల్లి 157మందికి మొత్తం రూ.25,43,400ల చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక పథకాలు ప్రవేశపెడుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు మాట్లాడుతూ..రెండు గ్రామాల రైతులనే కాకుండా కాటారం సబ్ డివిజన్ పరిధిలో ఉన్న మండలాల్లో పంట నష్టపోయిన రైతులందరిని ప్రభుత్వం ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ 50శాతం పంట నష్టపోయిన రైతులకే కాకుండా ఎకరా సాగులో 30శాతం పంట నష్టపోయిన రైతులను సైతం ప్రభుత్వం నష్టపోయిన రైతులందరిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో హర్టికల్చర్ అధికారి రమేష్, సర్పంచ్‌లు జగన్ నాయక్, కాసాని రామయ్య, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ అదుపు తప్పి డ్రైవర్‌కు తీవ్ర గాయాలు



రేగొండ, జూలై 3, ప్రభాతవార్త

నూతనంగా ఏర్పడిన గోరికొత్తపల్లి మండలంలోని నిజాంపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ అదుపు తప్పి డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనకు సంబంధించిన వివరాలను నిజాంపల్లి గ్రామానికి చెందిన స్థానికులు తెలిపారు. రైతు అంకం రామన్న దుక్కి దున్నడం కోసం ట్రాక్టర్ డ్రైవర్ బుర్రి భీముడు(32) వెళ్లాడు. ఈక్రమంలో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తాపడగా డ్రైవర్ భీమునికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటిన చికిత్స నిమిత్తం ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు.

# జర్నలిస్టుల నివాస స్థలాల కోసం దరఖాస్తుల ఆహ్వానం



ప్రభాతవార్త- హన్మకొండ:

వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి అందించాల్సిన నివాస స్థలాల కోసం ఏర్పడ్డ సిక్స్ మెన్ కమిటీ ఈ రోజు మధ్యాహ్నం సమావేశం నిర్వహించింది. కన్వీనర్ బీఆర్ లెనిన్, సభ్యులు బొక్క దయాసాగర్, వేముల నాగరాజు, గడ్డం రాజిరెడ్డి, మస్కపూరి సుధాకర్, బొల్లారపు సదయ్యలు పాల్గొన్న సమావేశంలో ఈ క్రింది నిర్ణయాలు తీసుకోవటమైనది. ఏకశిల కాకతీయ హౌసింగ్ సొసైటీల్లో సభ్యులుగా లేనివారి నుండి జులై 5, 6వ తేదీల్లో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్లో దరఖాస్తులు తీసుకోవాలని సిక్స్ మెన్ కమిటీ తీర్మానించింది. నగరవర్కింగ్ జర్నలిస్టులకు నివేశన స్థలాల కోసం ఏర్పడిన సిక్స్ మెన్ కమిటీ కాకతీయ, ఏకశిలా... ఈ రెండు సొసైటీల నుండి జాబితాలు తీసుకొని రెండు సొసైటీల్లో లేని జర్నలిస్టుల దరఖాస్తులను క్రోడీకరించి తుది జాబితాను ప్రభుత్వానికి అందజేయాలని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సూచించారు. వారి సూచనల మేరకు ముందుకెళ్లాలని సిక్స్ మెన్ కమిటీ నిర్ణయించింది. దీని కోసం ఈ నెల 5, 6వ తేదిలలో రెండు సొసైటీలలో లేని జర్నలిస్టులు ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పూరించిన దరఖాస్తులను గ్రేటర్ వరంగల్ ప్రెస్క్లబ్లో సమర్పించాలని హౌసింగ్ సొసైటిలలోని వర్కింగ్ జర్నలిస్టులకు పిలుపునిచ్చింది. ఏకశిల హౌసింగ్ సొసైటీ బాధ్యులు వారి వారి జాబితాలో రేపు అనగా 4వ తేది సాయంత్రంలోగా సిక్స్ మెన్ కమిటీని అందించి అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే బృహత్తర కార్యక్రమానికి సహకరించాలని మరోసారి కోరుతూ లేఖలు రాయాలని తీర్మానించింది. సిక్స్ మెన్ కమిటీలో కన్వీనర్కు అత్యవసర సమయంలో చేదోడు వాదోడుగా ఉండేందుకు గాను సభ్యులుగా ఉన్న బొక్క దయాసాగర్, వేముల నాగరాజులను కో కన్వీనర్లుగా కొనసాగించాలని ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం జరిగింది.



## పటనోత్సవ కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంఇవో

పర్వతగిరి, జులై 3, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా రాష్ట్రమంతట అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తేది నుండి పదవ తేది వరకు పటనోత్సవ కార్యక్రమాన్ని 26 జూన్ నుండి ప్రారంభించింది. దానిలో భాగంగా గుంటూరుపల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రాథమిక పాఠశాల, సోమారం ప్రాథమికోన్నత పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ సోమవారం తనిఖీ చేశారు. విద్యార్థులతో తెలుగు, ఆంగ్లము, పుస్తకాలలోని జూన్ నెల పాఠశాలు చదివించారు. ప్రస్తుతం జరుగుచున్న పఠనోత్సవ కార్యక్రమాన్ని హెడ్మాస్టర్లను అడిగి తెలుసుకున్నారు. విద్యాశాఖాధికారి మాట్లాడుతూ విద్యార్థులు తమ పాఠ్యపుస్తకాలను ధారాళంగా చదివినప్పుడే మంచి విద్యాభ్యాసన జరుగుతుంది. విద్యార్థులలో క్రమంగా పఠన శక్తి ఏర్పడి ఉత్తమ పాఠకులుగా మారుతారు. నీతి కథలు, కథలు, పుస్తకాలను, వార్త పత్రికలను, పాఠాలు, ప్రతి రోజు ఒక పిరియడ్ పూర్తిగా చదివించారు. అని తెలిపారు. పిల్లల ధారాళంగా చదవడం వలన వారికి మంచి అభ్యాసనం జరిగి విషయ అవగామన ఏర్పడుతుంది. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి ఉత్సాహంగా చదువాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, సాంబయ్య, ఆనందమోహన్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

-ఎబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్



ప్రభాతవార్త- హన్మకొండ:

అధిక మొత్తంలో జిల్లాలో విద్యార్థుల నుండి ఫీజులు దోపిడి చేసిన ప్రైవేటు విద్యా సంస్థలపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య ఎబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. సోమవారం ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టరేట్ వద్ద ప్రైవేటు విద్యాసంస్థలు పేద విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నా కానీ విద్యాశాఖ అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం హన్మకొండ కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టడం జరిగింది. అనంతరం మంద నరేష్ మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్స్, ప్రైవేటు కళాశాలలో ఏసీ, నాన్ఏసీ పేర్లతో విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజులు దోపిడి చేస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా ప్రైవేటు యాజమాన్యాలతో కుమ్మక్కై విద్యార్థి తల్లిదండ్రులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ప్రైవేటు పాఠశాలలు తోకలు అంటి పెట్టుకొని విద్యార్థులతో మోసం చేస్తున్న కానీ విద్యాశాఖ అధికారులు ఎందుకు స్పందించట్లేదో చెప్పాలని అన్నారు. జిల్లాలో అధిక మొత్తంలో విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యా సంస్థల మీద పోరాటం చేస్తామని మంద నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ నాయకులు బచ్చ పవన్కళ్యాణ్, హెచ్ భగత్, పగిడిపల్లి పవన్గౌడ్, మధు, వినయ్, శివప్రసాద్, కార్తిక్, కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సభను విజయవంతం చేయాలి



రాయపర్తి, జులై 3, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా ఆర్ట్స్ కాలేజీ ఆవరణంలో ఈ నెల 8న జరగబోయే భారత ప్రధాని నరేంద్రమోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి నాయకులు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి పెదగాని సోమయ్య, బిజెపి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాయపర్తి మండల శాఖ అధ్యక్షులు వడ్లకొండ రవి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ తొమ్మిది సంవత్సరాలలో చేసిన సేవలను వివరించారు. ఈ నెల 8వ తేదిన ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా వరంగల్ మహానగరానికి విచ్చేయుచున్నారని మొదటగా కాజీపేట రైల్వే స్టేషన్ వ్యాగన్ ప్రారంభోత్స వానికి భూమి పూజ చేస్తున్నారని అనంతరం వరంగల్ ఆర్ట్స్ సైన్స్ కాలేజ్ మైదానంలో భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్నారని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఒక దేశ ప్రధాని వరంగల్ మహానగరానికి రాలేదు. ప్రస్తుతము నరేంద్రమోడీ వరంగల్ మహానగరానికి విచ్చేదం శుభసూచికమన్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రజలు పార్టీలకతీతంగా స్వచ్ఛందంగా ఒక దేశ ప్రధాని ప్రసంగం వినడానికి లక్షలాదిగా తరళిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బురుగు నవీన్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి రాపాక ప్రశాంత్, బీసీ మోర్చా మండల అధ్యక్షుడు పెండ్యాల గణేష్, సీనియర్ నాయకులు బ్రహ్మం, ఎల్లయ్య, భద్రినాయక్ తదితరులు పాల్గొన్నారు.






## నిరుపేదల ఆరోగ్యానికి అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

- ఎమ్మెల్యే ఆరూరి రమేష్

ప్రభాతవార్త- హన్మకొండ:

రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 45వ డివిజన్ తరాలపల్లి గ్రామానికి చెందిన మంద తిరుపతయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకునేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రత్యేక చొరవ తీసుకొని రెండు లక్షల 50వేల రూపాయల ఎల్వోసిని మంజూరు చేయించి హన్మకొండ ప్రశాంత్నగర్లోని ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి కేసీఆర్కి, ఎమ్మెల్యే అరూరి రమేష్కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు, డివిజన్ ప్రెసిడెంట్ రమేష్, పీఎసీఎస్ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విభజన హామీలపై మోడీ సమాధానం చెప్పాలి

-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్రెడ్డి

ప్రభాతవార్త- హన్మకొండ:



తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం ఇచ్చిన హామీలపై ప్రధాని నరేంద్రమోడీ సమాధానం చెప్పాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసన సభా పక్ష నాయకులు చాడ వెంకట్రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలో సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 8న ప్రధాని నరేంద్రమోడీ వరంగల్ పర్యటన నేపథ్యంలో విభజన హామీలపై స్పష్టమైన ప్రకటన చేయాలని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమతో పాటు ఏదేని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా అంశంపై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ స్థానంలో వ్యాగన్ ఓవర్హాలింగ్, వ్యాగన్ల తయారీ యూనిట్ ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గడిచిన తొమ్మిఏళ్ల పాలన కోచ్ ఫ్యాక్టరీలను గుజరాత్ తదితర రాష్ట్రాలకు తరలించుకుపోయిన నరేంద్రమోడీ వెనుకబడిన తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. తెలంగాణలోని ఏదో ఒక సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదని తెలంగాణ ఉద్ధరిస్తామని చెబుతున్న బిజెపి మాటలు తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

## సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించిన చీఫ్విప్

ప్రభాతవార్త- హన్మకొండ:

గురుపూర్ణిమ సందర్భంగా యాదవ నగర్లోని సాయిబాబా ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం చీఫ్విప్ దాస్యం వినయ్భాస్కర్ వారితో పాటు కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్రాజ్యాదవ్లు పాల్గొన్నారు.

# స్వంత ఖర్చులతో రోడ్డును నిర్మించుకున్న రైతులు

**చెన్నారావుపేట, జులై 3, ప్రభాతవార్త**

తమ పొలాలు, చెలుకల దగ్గరకు వెళ్లడానికి తాము పండించిన పంటలు మార్కెట్‌కు తీసుకెళ్లడానికి సరైన రహదారి సౌకర్యం లేక అష్టకష్టాలు పడుతున్న రైతులతో కొంత డబ్బు పోగుచేసుకొని స్వంతంగా తాత్కాళికంగా మట్టి రోడ్డు నిర్మించుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ఖాదారుపేట గ్రామానికి చెందిన పెంతల తిరుపతి, నరేందర్, శ్రీను, అరిగెల కుమార్, రాజయ్య, కుమార్, రాజేష్, రాజులకు ఖాదరుపేట శివారులోని క్రీస్తునగర్ సమీపంలో దాదాపు 20 ఎకరాల భూమి ఉంది. ఇట్టి భూములలో పత్తి మొక్కజొన్న, వరి పంటలు పండిస్తారు. యాపలకుంట చెరువు నుండి క్రీస్తునగర్ సమీపంలో ఉన్న వీరి పొలాలు, చెలుకలకు వెళ్లడానికి సుమారు ఒక కిలో మీటర్ దూరం ఉంటుంది. పంటలు పండించడానికి ఈ రైతులు పడుతున్న బాదలు అవస్థలు వర్ణనాతీయం, పంటలు పండించడం మాట



పక్కకు పెడితే తమ చేను దగ్గరకు వెళ్లడానికి ఈ రైతులు పడుతున్న పడుతున్న బాధలు అనంతం చెరువు పక్కన నుండి ఒక గేటు మీద నడుచుకుంటూ పంట పొలాలు దగ్గరకు వెళ్తుంటారు. కానీ పండిన పంట అమ్ముకోవడానికి మార్కెట్‌కు తీసుకురావాలంటే ఎడ్లబండ్ల, ట్రాక్టర్లు ట్రాలీలు వెళ్లే రహదారి సౌకర్యం లేక తలపై బస్తాలు మోసుకుంటూ గెట్టుపై నుండి నడుస్తూ అవస్థలు పడుతూ బయటకు తీసుకువస్తుంటారు. కాగా ఈ ఎనిమిది మంది రైతులు ఎకరానికి కొంత చొప్పున డబ్బులు పోగు చేసుకుని ఎత్తుగా మొరం పోసి నీళ్ల ప్రవాహం బయటకు వెళ్లాలే మోరీలు సైతం ఏర్పాటు చేసి వాహనాలు వెళ్ళేలా మట్టి రోడ్డు నిర్మించుకున్నారు. రెండు రోజుల పాటు శ్రమించి దాదాపు 1లక్షల 30వేల రూపాయల వ్యయంతో మోరీటు, మట్టీ రోడ్లు నిర్మించుకున్నామని రైతులు తెలిపారు. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా తామే స్వంతంగా రోడ్డు నిర్మించుకున్నారు. గతంలో ఈ రహదారి గుండా క్రీస్తునగర్‌వాసులు వెళ్లేవారని కాలక్రమేణా భారీ వర్షాలు వచ్చినప్పుడు చెరువు నిండడం వల్ల ఆగ్రామస్తులు కెనాల్ కాల్వ పక్కన నుండి వెళ్తుండడంతో ఈ రహదారి పూర్తిగా మారిపోవడంతో ఎకరానికి పదహారువేల రూపాయల చొప్పున రైతులు డబ్బులు జమచేసి పంట పొలాల కోసం రోడ్డును నిర్మించుకున్నారని ప్రభుత్వం కూడా స్పందించి రైతులకు మేలు జరిగేలా రోడ్డు నిర్మాణాన్ని చేపడితే బాగుంటుందన్నారు.

# వరణుడు కరుణించాలని కప్పతల్లి ఆడిన చిన్నారులు

**నల్లబెల్లి, జులై 3, ప్రభాతవార్త**

ప్రతి యేడు జూన్ రెండో వారం నుండి కురువాల్సిన వర్షాలు జులై మొదటి వారం వచ్చినప్పటికి కురువకపోవడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్న తరునంలో చిన్నారులు వరుణదేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురువాలని కోరుతూ కప్పతల్లి ఆటను కొనసాగించారు. మండలంలోని ముచ్చింపుల తండా గ్రామానికి చెందిన చిన్నారులు శ్రీనివాస్‌నాయక్, శ్రావణ్‌నాయక్, సరిత, సుశీల, కల్పన, వినోద, సాలమ్మ తదితర బాలలు రోకలి బండకు కప్పను గుడ్డలో కట్టి దానిపై నీళ్ల పోస్తూ కప్పతల్లి ఆటను గ్రామంలోని వీదులలో తిరుగుతూ



ఆటలు ఆడారు. గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంట సమృద్ధిగా పండి అందరి కష్టాలు తీరాలని వరుణ దేవున్ని కోరినట్లు చిన్నారులు పేర్కొన్నారు.

## రంగాయ చెరువును విడుదల చేయాలి

**నల్లబెల్లి, జులై 3,ప్రభాతవార్త**

వర్షాబావ పరిస్థితులు గత 15 రోజుల నుండి లేకపోవడంతో మండలంలోని రంగాయ చెరువు నీటిని ప్రభుత్వం వెంటనే విడుల చేసి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓ పక్క వర్షాలు లేక అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ఆయకట్టు రైతులకు నీరందించలేని దివాలకోరు ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని ఆయన ఎద్దేవా చేశారు. రంగాయ చెరువు క్రింద ఉన్న ఆయకట్టు కాల్వను ఇప్పటి వరకు పూటిక తీసిన దాఖలాలు లేవని ఆయన పేర్కొన్నారు. రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల నడ్డి విరిగే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి రంగాయ చెరువు నీటిని విడుదల చేయాలని లేని పక్షంలో రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్‌గౌడ్, పార్టీ మండల ఉపాధ్యక్షులు మాలోతు మోహన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్య బావ్‌సింగ్, బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, నాయకులు బైకాని కోటి జట్టి రాంమూర్తి, మామిండ్ల కొమురెల్లి, చిట్యాల ఉపేందర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దళితబందు పథకం అర్హులందరికి ఇవ్వాలి




**నెక్కొండ, జులై 3, ప్రభాతవార్త**

దళితబందు పథకం అర్హులందరికి ఇవ్వాలని దళితబందు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా లబ్ధిదారులకు ఎంపిక చేయాలని ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు అన్నారు. సోమవారం దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నెక్కొండ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో డీటీ రాజ్‌కుమార్‌కి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితబందు పథకాన్ని అర్హులైన అందరికి ఇవ్వాలని దళితబంధు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలని జీవో నెంబర్ 25న సవరించి గృహలక్ష్మి పథకానికి ప్రతి నియోజకవర్గంలో ఎస్సీలకు 50 శాతం ఇండ్ల నిర్మాణానికి కేటాయించాలని ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న వారికి జీవో నెంబర్ 58, 59 ప్రకారం పట్టాలిచ్చి పక్కా ఇండ్ల నిర్మాణం చేపట్టాలని భూ పంపిణికి అసైన్డ్ ల్యాండ్ కమిటీని పునరుద్దరణ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మైదం యాకయ్యతో పాటు మండల కార్యదర్శి కణుకుల దేవపాల మైదం యాకయ్యతో పాటు మండల కార్యదర్శి కణుకుల దేవపాల ముడుసు పద్మ, నరసింహస్వామి, లక్ష్మి దబ్బెట వీరయ్య, అంకేశ్వర సతీష్, మొగ్గ పోతుల సావిత్రి బేతం ఉమ, బంటు రాధిక భూపెల్లి పద్మ గోనె కళ్యాణి, సునీత, జమాన్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.




## బిజెపికి బూత్ స్థాయి నాయకత్వమే బలం



**నర్సంపేట, జులై 3, ప్రభాతవార్త**

బిజెపికి బూత్ స్థాయి నాయకత్వమే బలమని కోడె అశోక్ కుమార్ అన్నారు. సోమవారం నర్సంపేట పట్టణంలోని 24వ వార్డులో 163,164 బూత్ స్థాయి సమావేశం శక్తి కేంద్ర ఇన్చార్జి గుంటి వీర ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పద్మశాలి కోడె అశోక్ కుమార్ విస్తారక్ నంద్యాల నుండి హాజరు కాగా ముఖ్య అతిథులుగా నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విస్తారక్ పద్మశాలి కోడె అశోక్ కుమార్ మాట్లాడుతూ బిజెపి పార్టీకి బూత్ స్థాయి నాయకత్వమే బలమని బూత్ స్థాయిలో పార్టీ ఎంత బలంగా ఉంటే ఫలితాలు అంత బలంగా ఉంటాయని అన్నారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని సూచించారు. పేదలకు రేషన్ బియ్యం, రైతులకు ఎరువుల సబ్సిడీ, పేద ప్రజలకు ఆయుష్మాన్ భారత్ వంటి ఆరోగ్య పథకం, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలకు అందించే నిధులు, కరోనా సమయములో ఉచిత వ్యాక్సిన్ పంపిణీ, రైతులకు పంట నష్టం జరిగినప్పుడు సహాయం అందించే ఫసల్ భీమా యోజన వంటి పథకాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఇటీవల వరంగల్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టిన నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. విస్తారకుగా విచ్చేసిన అశోక్ కుమార్‌ని బూత్ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, సీనియర్ నాయకులు శక్తి కేంద్ర ఇంచార్జ్ కునుమల్ల పృద్వీరాజ్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు సందీప్, కందుల మోహన్, కోమటి సరోజన, జానకమ్మ, సుజాత, రమాదేవి, సంధ్య, కోడి సారమ్మ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## పాకాల మహిళా బ్యాంకులో గోరింటాకు పండుగ

**నర్సంపేట, జులై 3, ప్రభాతవార్త**



ఆషాడ మాసం సందర్భంగా పాకాల మహిళా బ్యాంకులో మెహేంది కార్యక్రమం అధ్యక్షులు పెండం రాజేశ్వరి అధ్యక్షతన ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాకాల మహిళా బ్యాంక్ అధ్యక్షులు పెండెం రాజేశ్వరి మాట్లాడుతూ ఆషాఢం మాసంలో నిండు ముత్తయిదువులు సాంప్రదాయకంగా మహిళలు చేతులకు గోరింటాకు పండుగ జరుపుకుంటారని, గోరింటాకు ఎర్రగా పండితే సకల శుభాలు కలుగుతాయని నమ్ముతారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాకాల మహిళా బ్యాంక్ పాలకవర్గ సభ్యులు ఇమ్మడి పద్మ, రాపాక మాణిక్యం, గాదెగోని నిర్మల, మండల పద్మ, గండు శ్రీదేవి, దేవులపల్లి వాణి, నల్ల భారతి, గురప్రు అరుణ, గిరగాని హైమావతి, సామల ఉమా, పాలడుగుల అనిత, హైమావతి, పెండెం స్పందన, జానకమ్మ, తదితరులు మహిళలు పాల్గొన్నారు.

# వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

## ప్రత్యేక పూజలలో పాల్గొన సీఐ

**ఏటూర్‌నాగారం, జూలై 3, ప్రభాతవార్త:**
స్థానిక శ్రీ సాయిబాబావారి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బాబాకు ఆలయ అర్చకులు సుదర్శన స్వామి ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజతో ప్రారంభించి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి పంచామృతాభిషేకాలు, అర్చనలు, భక్తుల కోలాహలం నడుమ ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాధుడు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. గురు పౌర్ణమి సందర్భంగా సీఐ మండల రాజు బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సీఐని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ కమిటీ, భక్తులు సహకారంతో మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న



ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం పుర వీధులలో సాయినాధునికి విశేష పల్లకి సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు సత్యంగౌడ్, ఉపాధ్యక్షులు బచ్చు సతీష్ కుమార్, కాత యాదగిరి, మంతెన శంకర్, గాడిచర్ల కృష్ణ, అటిక నాగేశ్వరరావు, శివాలయం కమిటీ చైర్మన్ తాడూరి రఘు, సాయిబాబా ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చెన్న ముత్తయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, పోగుల లక్ష్మీనారాయణ, అలువాల శ్రీనివాస్, అటిక సతీష్, గంజి స్వామి, సిరిపురం అశోక్, నూతి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు మరియు సాయి భక్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు



**వెంకటాపురం(నూగూరు), జూలై 03, ప్రభాతవార్త:**
గురుపౌర్ణమి పురష్కరించుకోని సోమవారం నాడు సాయిబాబ అలయాలు భక్తులతో కిటకిటలాడాయి ఉదయం నుంచే హారతి కార్యక్రమంతో మొదలై విగ్నేశ్వరపూజ, అభిషేకాలతో ముగించారు. అలయ నిర్వహకులు ప్రత్యేకరోజు కావడంతో అలయాలను పూలతో సర్వాంగసుందరంగా అలంకరించారు ఉదయం నుంచే భక్తులు దేవాలయాలకు చేరుకోవడంతో వారికి ఇబ్బందులు తలెత్తకూండా నిర్వహకులు ఏర్పాట్లు చేశారు. స్దానిక శివాలయంలోని సాయిబాబ మందిరం, పెట్రోల్‌బంక్ సమీపంలోని అలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈకార్యక్రమంలో కమీటి సభ్యులు వెల్పురి లక్ష్మీనారయణ, కలకోట సంతోష్, మోదాల సంతోష్, వెల్పురి గోపాలకృష్ణ, జాగర శాంతమూర్తి, ముడుంబా శ్రీనివాస్, బోల్లె సునీల్, కోలిపాక రాజేష్ తదితరులు పాల్గోన్నారు.

## పందెం రాయుళ్ళ అరెస్టు

**వెంకటాపురం(నూగూరు), జూలై 03, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ముకునూరుపాలెం సమీపంలోని అటవీప్రాతంలో కోడిపందాలు నిర్వహిస్తున్నారు అనే సమాచారంతో సోమవారంనాడు పోలీసులు కోడిపందరాల స్దావరాలపై దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో 8మంది వ్యక్తులు, పందాలకు ఉపయోగించే కత్తులు, నాలుగువేల రూపాయల నగదు స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై కోప్పుల తిరుపతిరావు తెలిపారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ పేకాట, కోడిపందాలు, గుడుంబా తయారుచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని యువత సన్మార్గంలో పయనించాలని అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే శిక్ష తప్పదు అన్నారు ఈదాడుల్లో ఏఎస్సైలు పురుషోత్తం, అక్భర్‌పాషా స్దానిక పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.



## విద్యార్ధులకు వైద్యపరీక్షలు



**వెంకటాపురం(నూగూరు), జూలై 03, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పాఠశాలలోని విద్యార్ధులకు ప్రభుత్వ అదేశాల మేరకు సికెల్‌సెల్ వ్యాది పట్ల అవగహన మరియు దాని బారిన పడకుండా ఉండేందుకు ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకోవాలని అనే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వైద్యురాలు భవ్యశ్రీ తెలిపారు ఇందులో భాగంగా మండలంలో అలుబాక, వెంకటాపురం, చిరుతపల్లి పాఠశాలల్లో మూడు బృందాలుగా ఈకార్యక్రమం నిర్వహించి విద్యార్ధులకు వైద్యపరీక్షలు నిర్వహించినట్లు అమె తెలిపారు. ఈసందర్భంగా అమె విద్యార్ధులతో అమె మాట్లాడుతూ సికెల్‌సెల్ వ్యాదిని చిన్నతనంలోనే గుర్తించాలని ఇటువంటి వ్యాది జన్యులోపం కారణంగా సంభవిస్తుంది అని ఎర్రరక్తకణాలు ఆకారం మార్పు వలన జరుగుతుంది అని దీనిని ప్రాధమిక దశలోనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు ఈకార్యక్రమంలో యాకలక్ష్మీ, రాఘవులు, రామకృష్ణ, రామలక్ష్మీ, సరస్వతి తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
మండల కేంరదంలోని గోవిందరాజస్వామి ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుండి భక్తులు పెద్ద సంఖ్యలో సాయి బాబా విగ్రహానికి గురు పౌర్ణమి సందర్భంగా పూజాదీ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయి తేజ ప్రవచనాలు భక్తులకు చదివి వినిపించారు. గురు పౌర్ణమి సందర్భంగా మాచినేని లక్ష్మి రాజారావు దపంతులు ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గురు పౌర్ణమి వేడులకను వీక్షించడంతోపాటు అన్నదానంలో పాల్గొన్నారు.



# ములుగు వార్త

## అకడమిక్ క్యాలెండర్‌ను ప్రకారం పాఠశాలలను నిర్వహించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని



**ములుగు, జూలై 3, ప్రభాతవార్త :**
2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి అకడమిక్ క్యాలెండర్ ప్రకారం పాఠశాలలను నిర్వహించాలని డిఈఓ జి.పాణిని అన్నారు. డీఈఓ కార్యాలయంలో డీసీఈబి సెక్రటరీ విజయమ్మ ఆధ ర్యంలో సోమవారం అకడమిక్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని అన్ని మండలాల విద్యా వనరుల కేంద్రాలకు అకడమిక్ క్యాలెండర్‌లు పంపిస్తామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ముందు నుండే ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసుకొని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించుటకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్లు అర్షం రాజు, సాంబయ్య, రమాదేవి, డీసీఈబి బోర్డు సభ్యులు రమేష్, సహాయ కార్యదర్శి యాసం విక్రమ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో మంత్రి ప్రత్యేక పూజలు

**ములుగు, జూలై 3, ప్రభాతవార్త :**
గురుపౌర్ణమిని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలోని షిర్డిసాయి బాబా మందిరంలో మంత్రి సత్యవతి రాథోడ్, స్థానిక జడ్పీ చైర్మన్‌తో కలిసి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, మాజీ ఎంపీ సీతారాం నాయక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, జడ్పీటీసీ సకినాల భవాని, బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఆత్మ చైర్మన్ చక్రపాణి, ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, జాకారం సర్పంచ్ దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లొంగిపోయిన నక్సలైట్లకు ఇళ్ల స్థలాలు పంపిణీ

**ములుగు, జూలై 3, ప్రభాతవార్త :**
లొంగిపోయిన 38 మంది నక్సలైట్లకు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం జిల్లా అడిషనల్ ఆధ్వర్యంలో సోమవారం మంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా ఇళ్ల స్థలాల పంపిణీ చేశారు. సర్వే నెంబర్ 443/1 జగ్గన్నపేట గ్రామంలో ఒక్కొక్కరికి 120 గజాల ఇంటి స్థలాన్ని ప్రోత్సాహకంగా అందించారు. రాబోయే కాలంలో మరింత మంది జనజీవన స్రవంతిలో కలి మెరుగైన సమాజానికి కృషిచేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ౭

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్

ములుగు, జూలై 3, ప్రభాతవార్త : గ్రీవెన్స్‌లో దరాఖాస్తు చేసుకున్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ములుగు అడిషనల్ కలెక్టర్ వై. వి గణేశ్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో జిల్లా స్థాయి అధికారులతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు తీసుకున్నారు. ప్రజావాణిలో మొత్తం 64 దరఖాస్తులు రాగా అందులో 30 రెవెన్యూ శాఖకు, 6 డబుల్ బెడ్రూం ఇళ్లు, 4 పెన్షన్‌లు, 24 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ శాఖకు సంబంధించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన వాటికి సవివరణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. డీఈఓ జి. పాణిని, డీఏఓ గౌస్ హైదర్, ఎంవిఐ శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ల్యాండ్ సర్వే అధికారి రాజ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అరవై ఏండ్ల కలను సాకారం చేసిన గొప్ప పోరాట యోదుడు కేసిఆర్

## ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం, ఎమ్మెల్సీ కడియం



**ప్రభాతవార్త– హన్మకొండ:**

అరవై ఏండ్లకలను సాకారం చేసిన గొప్ప పోరాట యోధుడు సీఎం కేసిఆర్ అని నేడు తెలంగాణలో ఒకవైపు సంక్షేమం... మరోవైపు అభివృద్ధి జరుగుతోందని ప్రభుత్వ ఛీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. సోమవారం హరితహోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరితో పాటు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌తో పాటు కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ పాల్గొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానన్ని సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు తెంగాణలో కొనసాగుతున్నాయి. దేశంలో మొత్తం కేసిఆర్ నాయకత్వాన్ని మెచ్చుకోంటుంది. కేసిఆర్‌ని రాజకీయంగా ఎదుర్కోలేక వారి కుటుంబ సభ్యులపై నిరాధరమైన ఆరోపణలు చేస్తున్నారు. కేసిఆర్ మంత్రివర్గ సభ్యులపై దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్నారు. నిన్న ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ సభను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. సభ వేదికపై కాంగ్రెస్ నాయకులు కొట్లాడుకున్నారు. కాంగ్రెస్ నాయకులవి చొల్లర ఆరోపణలు కాంగ్రెస్, బిజెపి, రెండు పార్టీలు తెలంగాణ ప్రజలను మోసం, దగా చేశాయి. రానున్న ఎన్నికల్లో మళ్లీ తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది. అమలు కాని హామీలను చేస్తున్న కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మరు, తెలంగాణలో దాదాపు దాదాపు 1.5 లక్షల మందికి పోడు పట్టాలు ఇస్తున్న ఘనత కేసిఆర్‌దన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసిందేం లేదన్నారు. కేసిఆర్ ఆప్‌కి బార్ కిసాన్ సర్కారుతో దేశం కోసం బయలుదేరారు. 40 ఏండ్ల పోరాటమై ఉమ్మడి జిల్లాలకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీ గిరిజన విశ్వవిద్యాలయం, ఉక్కు ఫ్యాక్టరీపై 9 ఏండ్లలో కాంగ్రెస్ నాయకులు ఎందుకు పోరాడలేదన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విభజన చట్టంలో ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదో స్పష్టత ఇవ్వలేదన్నారు. బిజెపి నాయకులకు చట్టాలపై న్యాయంపై ఎటువంటి గౌరవం ఉన్న విభజన హామీలను నెరవేర్చాలి. ప్రధాని వరంగల్ వచ్చేలోగా కోచ్ ఫ్యాక్టరీపై ప్రకటణ చేయాలన్నారు. కాజిపేటలో ఏర్పాటు చేయనున్న వ్యాగన్ తయారీ యూనిట్ ఏర్పాటుపై అనుమానాలున్నాయి. మోది ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఇప్పటికే అమ్ముతోంది. రైల్వేను ప్రైవేటు పరం చేస్తోంది. ఈ నేపథ్యంలో వ్యాగన్ తయారి పరిశ్రమ కేవలం ఎన్నికల స్టంట్‌గా భావించాల్సి వస్తోందన్నారు. కోచ్ ఫ్యాక్టరీ విషయంలో బిజెపి రోజుకో మాట, పూటకో తీరుగా వ్యవహరిస్తోందన్నారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఏ విధంగా అయితే మాట్లాడిందిట రానున్న రోజుల్లో వ్యాగన్ తయారీ పరిశ్రమపై నిర్లక్ష్యంగా వ్యవహరించదని నమ్మకం ఏంటీ కేంద్రం కోచ్ ఫ్యాక్టరీపై 8 తారీకులోపు బిజెపి ప్రకటించకపోతే మళ్లీ బిజెపి తెలంగాణ ప్రజలను మోసం చేసినట్లే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ప్రకటన రానిపక్షంలో ప్రజల తరుపున, ప్రజా సంఘాలతో కలిసి పోరాడుతామన్నారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా రానున్నది మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు.

# నరేంద్రమోడీ వరంగల్ జిల్లా పర్యటనను స్వాగతించాలి

### వరంగల్ జిల్లాకు దేశ ప్రధాని రావడం గర్వకారణం

### వ్యాగన్ ఫ్యాక్టరీతో ప్రత్యక్షంగా పరోక్షంగా ఉధ్యోగవకాశాలు

### అధికార ప్రతిపక్షాలవి అర్థం పర్థంలేని వాదనలు

### మామునూర్ ఎయిర్‌ఫోర్ట్ సంధర్శించిన బిజెపి శ్రేణులు

**మామునూర్,వరంగల్ జూలై3 ప్రభాతవార్త:**

ఈ నెల 8న వరంగల్ జిల్లాకు విచ్చేయుచున్న బారతదేశ ప్రధాని శ్రీ నరేంద్రమోడీ పర్యటనను పార్టీలకు అతీతంగా స్వాగతించాలని వరంగల్ జిల్లా బిజెపి శ్రేణులు ఆకాంక్షించారు. సోమవారం వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి హన్మకొండ జిల్లా ఇంచార్జి మురళీధర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్‌బాబులు మామునూర్ ఎయిర్ ఫోర్ట్ స్థలాన్ని సంధర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు స్వాగితిస్తున్న దేశ ప్రధాని నరేంద్రమోడి లాంటి వారు వరంగల్ జిల్లాకు వస్తుంటే స్వాగతించాల్సింది పోయి పనికి మాలిని ఆరోపనలు చేస్తున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులను చూస్తుంటే నవ్వొస్తుందని అన్నారు. దేశంలో కోచ్‌ఫ్యాక్టరీలు ఉన్నాయి కానీ వ్యాగన్ ఫ్యాక్టరీ మాత్రం ఒక్కటే ఉందనీ అందుకే వ్యాగన్ ఫ్యాక్టరీతో వరంగల్ జిల్లా యువతి యువకులకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉధ్యోగ అవకాశాలు కలుగుతాయని అన్నారు.

**కోచ్‌ఫ్యాక్టరీతో ఉధ్యోగవకాశాలు:**

కోచ్‌ఫ్యాక్టరీతో ఎన్నోరకంగా ఉధ్యోగ అవకాశాలు వస్తాయని మామునూర్‌లోని ఎయిర్‌ఫోర్ట్ స్థలం ఆక్వేషన్ కోసం కేంద్రం సుమారు తొమ్మిది లేఖలు వ్రాసినా సమాధానం ఇవ్వడం చేతకాని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు అభివృద్ధి పనులు ప్రారంభానికి వస్తుంటే అవాక్కులు చెవాక్కులు పేలుతుండడం మూర్ఖత్వం అన్నారు. దేశ ప్రధాని హోధాలో వరంగల్ మహా నగరానికి వస్తుంటే అగౌరంగా మాట్లాడడం సరైన పద్దతి కాదని గౌరవమైన పదజాలం వాడడం మంచిదని లేకుంటే ప్రజలు క్షమించరని అన్నారు. గతంలో విమానాశ్రయాలు 74 ఉన్నాయని బిజెపి తొమ్మిదేళ్ళ పాలనలో మరో 75 విమానాశ్రయాలను ప్రారంభించిందని ఇంకనూ పెంచే అవకాశం ఉందని అదే మన వరంగల్‌కు ఉడాన్ పథకం కింద మామునూర్ ఎయిర్‌ఫోర్ట్‌ను చేర్చారని ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవాలని లేకుంటే జిల్లా ప్రజలు అధికార పార్టీని క్షమించరని అన్నారు.

**కుంటి సాకులు చూపిస్తున్న ప్రభుత్వం:**

మామునూర్ ఎయిర్ ఫోర్ట్ విషయంలో జిఎంఆర్ నిభందనలో బాగంగా 150 కిలోమీటర్ల వ్యవదిలో ఇంకో ఎయిర్‌ఫోర్ట్ ఉండకూడదని రాష్ట్ర ప్రభుత్వం కుంటి సాకులను భూచిగా చూపిస్తున్నారు. అప్పటి నియమాలు ప్రస్తుత జనాభా 50లక్షల దాటడంతో ఈ లోపు వ్యవదిలో ఎయిర్‌ఫోర్ట్‌ను నిర్మించ వచ్చని అందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మామునూర్ ఎయిర్‌ఫోర్ట్ వస్తే స్థానికంగా వేల మంది యువతి యువకులు పరోక్షంగా ప్రత్యక్షంగా ఉఫాది అవకాశాలు వస్తాయని అన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఎంపిలు ఎమ్మెల్సీలకు చిత్త శుద్దీ ఉంటే నరేంద్రమోడీ వరంగల్ పర్యటనకు వచ్చేలోపు స్థలాన్ని చూపిస్తే మామునూర్ ఎయిర్‌ఫోర్ట్‌ను నరేంద్రమోడీచే ప్రారంభింప చేస్తామని లేకుంటే వరంగల్ జిల్లా అభివృద్ధిపై చిత్త శుద్దీ లేనట్టేనని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు బన్నా ప్రభాకర్, బిజెపి సీనియర్ నాయకులు జలగం రింజిత్, మాజీ యువమోర్చా జిల్లా అధ్యక్షులు విష్ణువర్దన్ రెడ్డి, 43వ డివిజన్ అధ్యక్షులు మల్లాడి రాంరెడ్డి 32వ డివిజన్ అధ్యక్షులు ఒంటెల ప్రసాద్ డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో డెంగ్యూ నిర్మూలించడానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లాలో డెంగ్యూ నిర్మూలించడానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి డెంగ్యూ నిర్మూలన కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డెంగ్యూ నిర్మూలించడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని, జూలై మాసం డెంగ్యూ వ్యతిరేక మాసం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు, ప్రత్యేక కరపత్రాలు రూపొందించి జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీలకు పంపిణీ చేయాలన్నారు. డెంగ్యూ నివారణ చర్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక వాయిస్ మెసేజ్ రూపొందించి పట్టణ, జిల్లాలోని ప్రజల్లో అవగాహన కోసం విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. దోమలు కుట్టకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ విభాగాలు టమోఫాస్ మందును కాలువలోవేయడం జరుగుతుందని, నిల్వ ఉన్న నీటిలో ఆయిల్‌బాల్స్ వేయడం గంబుషియా చేపలు వేయడం తదితర చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామస్థాయిలో ఆరోగ్య సిబ్బంది అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ, ఇందిరక్రాంతి పథకం కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర ప్రభుత్వ విభాగాల సిబ్బంది, యువకులు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లో డెంగ్యూ నివారణపై చైతన్యపరచాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్, సంబంధిత జిల్లాస్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దేశ ప్రధాని సభకు ప్రజలు బారీగా తరలి రావాలి

## 32వ డివిజన్ అధ్యక్షులు ఒంటెల ప్రసాద్



**వరంగల్ జూలై3 ప్రభాతవార్త:**

వరంగల్ జిల్లా అభివృద్ధి పనులను ప్రారంభించడానికి ఈనెల 8న వరంగల్‌కు వచ్చేయుచున్న దేశ ప్రధాని మహా సభకు నగర ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావాలని 32వ డివిజన్ అధ్యక్షులు ఒంటెల ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రజలను భూతు స్థాయిలో కలుస్తూ నరేంద్ర మోడీ సభకు కదలి రావాలని ఇతరులను కూడా తీసుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త చిత్త శుద్దీతో దేశ భక్తితో ప్రధాని సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఇంటింటికి కరపత్రం పంచుతూ వాల్ పోస్టర్‌ను వేస్తూ పార్టీలకు అతీతంగా జన సమీకరన చేయాలని కేంద్రం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు వీధి వ్యాపార రుణాలను, స్వచ్ఛ భారత్ మిషన్, ఆయుష్మాన్ భారత్, కరోన టీకా డోస్ ఇలా ప్రతి పథకం ప్రజలకు ఉపయోగ పడేలా ఎన్నో రకాల పథకాలు ప్రవేశ పెట్టారని తెలిపారు. దేశ ప్రధాని పర్యటనను విజయవంతం చేసి వరంగల్ పేరు ప్రఖ్యాతలు దేశ నలుమూలలా వినపడేలా ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని సూచించారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న మేయర్ దంపతులు

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు సోమవారం భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆషాద శుద్దపౌర్ణమి గురుపౌర్ణమి పర్వధినాన్ని పురస్కరించుకొని శాఖాంబరీ ఉత్సవాల్లో భాగంగా శ్రీభద్రకాళి అమ్మవారిని రకరకాల కూరగాయలు, ఆకుకూరలు, వివిధ పండ్లతో అలంకరించిన పూజారులు, కన్నుల పండుగగా శాకములు ధరించి ఆ తల్లి భక్తకోటికి దర్శనమిస్తున్న వేళ మేయర్ దంపతులచే అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయిబాబా ఆలయంలో మేయర్ దంపతులు అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శేషు, భారతి, ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

## 3వేల కలశాలతో క్షీరాభిషేకం జరిపిన ఎమ్మెల్యే నన్నపునేని

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా సోమవారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నగరంలో వివిధ సాయిబాబా ఆలయాల్లో భక్తి శ్రద్దలతో జలాభిషేకం, క్షీరాభిషేకం, పుష్పాభిషేకాలు, 3వేల కలశాలతో నిర్వాహించారు.

అత్యంత భక్తి శ్రద్దలతో జరిగిన ఈ ఉత్సవాలు సాయంత్రం వరకు ఆలయాల అలంకరణ అన్నదాన పల్లకి, సేవా ఊరేగింపు తదితర రూపాల్లో నగర పుర వీధుల్లో అంగరంగ వైభవంగా జరిగాయి.

### కృష్ణకాలనీలో....

కృష్ణకాలనీలోని సాయిబాబా మందిరంలో ఉదయం జరిగిన గురుపౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కృష్ణకాలనీ సాయిబాబా భజన మండలి కోదండరామ నిలయంలో దోమకుంట్ల వెంకటరమణ తదితరులతో కలిసి అభిషేకం జరిపారు. అత్యంత భక్తి శ్రద్దలతో ఈ అభిషేక మహోత్సవంలో 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్, జెడ్ఆర్ యూసీపీ మెంబర్ చింతాకుల సునీల్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు యాకుబ్, టి.రమేష్‌బాబు, స్థానికులు, బ్రిజ్‌గోపాల్, లాహోటి గణేష్, సత్యం తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

### దేశాయిపేటలో....

వరంగల్ దేశాయిపేటలోని శ్రీసాయిబాబా దేవాలయంలో పూజా మహోత్సవాలు జరిగాయి. ఇందులో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అభిషేకంలో పాల్గొన్నారు. దదాపు మూడువేల కలశాలతో పాలాభిషేక ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో బాబా పూజల్లో భాగస్వాములయ్యారు. కార్యక్రమంలో శంకరయ్య, 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవితరాజుయాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సదానందం, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సోల రాజు, సోల రవి, వెంకటేశ్వర్లు, మర్గం నాగరాజు, ఇట్టబోయిన రవి, కొత్త నగేష్, సాగర్‌గౌడ్, చింతం మధూధన్, వనపర్తి శ్రీనివాస్, రంగనాథ్, ఆలయ చైర్మన్ ఎన్.నారాయణ తదితరులు పాల్గొన్నారు.










# వృద్ధుల పట్ల మానవతా దృక్పదంతో ఉండాలి

## ఇతరులను ప్రేమిండంతో మానవ జన్మ సుకృతం

## పరిపాలన విభాగం డిసిపి కె.పుష్పారెడ్డి





వరంగల్ క్రైం జూలై3 ప్రభాతవార్త: వృద్ధుల పట్ల మానవతా దృక్పతంతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే వయో వృద్ధులతో ప్రేమగా వ్యవహరించాలని పరిపాలన విభాగం డిసిపి కె.పుష్పారెడ్డి సూచించారు. సోమవారం కమీషనరేట్ కార్యాలయంలో వరంగల్ సిపి ఎవి.రంగనాథ్ ఆదేశాల మేరకు కమీషనరేట్ పరిధిలోని హౌజ్ ఆఫీసర్స్‌తో, హెల్పేజ్ ఇండియా, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషన సంరక్షణ చట్టం2007 ప్రకారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సంధర్భంగా డిసిపి పుష్పారెడ్డి మాట్లాడుతూ వయో వృద్ధులపై నిరాధారణకు గుర్తై అఘాయిత్యాలు జరుగుతున్నాయని అన్నారు. కుటుంబ సభ్యులు అందరూ ప్రేమ మర్యాదలతో వృద్ధాప్యంలో వారితో నడుచుకోవాలని అంత్య దశలో వృద్ధులను ఇబ్బందులకు గురి చేయకూదని అన్నారు. స్టేషన్‌కు వచ్చిన పిర్యాదులను నిర్లక్ష్యంగా చూడకుండా తక్షణమే న్యాయం చేయాలని అవసరమైన కౌన్సిలింగ్‌లు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతిపోలీస్ స్టేషన్‌లో వృద్ధమిత్ర స్వచ్ఛంధ కమిటీలను ఏర్పాటు చేస్తే ఆ స్టేషన్ పరిదిలో చాలావరకు సమస్యలు పిరష్కరించ బడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి సభ్యులు వరంగల్ కన్జూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు కజాంపూర్ ధామోదర్, హెల్పేజ్ ఇండియా హైద్రాబాద్ ప్రతినిధి శ్యామ్ కుమార్, ట్రైనీ ఐపిఎస్ అంకిత్ శాంక్వార్, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు దామెర నర్సయ్య,(రిటైర్డ్ డిఎస్‌పి), కార్యదర్శి తేరాల యుగెందర్, ఆర్థిక కార్యదర్శి కొండ బత్తిని రాజేందర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండలో ఆశాడమాస సామూహిక వనబోజనాలు

భీమదేవరపల్లి జూలై3 ప్రభాతవార్త: వరంగల్ మహానగరంలోని టిఆన్‌జీవోస్ ఫేస్..2 కాలనీవాసులు సరస్పర సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సోమవారం హన్మకొండ జిల్లాలోని తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన కొత్తకొండ వీరభద్ర స్వామిని ధర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 450మంది కాలనీ వాసులు తరలి వచ్చి వీరభద్రున్ని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సంధర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, ముఖ్య అతిది కార్పోరేటర్ సిరంగి సునీల్, పరపతి సంఘం అధ్యక్షులు బోగెల్లి ప్రభాకర్‌లు మాట్లాడుతూ కాలనీ పరస్పర సహకార సంఘం ఏర్పాటు చేసుకుని పది సంవత్సరాలు అవుతుందని ప్రతి సంవత్సరం ఆశాడ మాసంలో వనభోజనాలకు వెల్లడం ఆనవాయితీగ వస్తుందని తెలిపారు. కాలనీ పరస్పర సంఘాల ద్వారా ఆర్ధిక పరిపుష్టితో పాటు కుటుంబాలు ఐకమత్యంతో ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. పల్లె వాతావరణం ప్రతిబంబిచేలా కాలనీలో అన్ని కుటుంబాలు చాలా ఐకమత్యంగా ఉంటూ ఇలాంటి వనబోజన కార్యక్రమాలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ సొసైటీ బ్యాంక్ మెనేజర్ రామ్‌రెడ్డి, రిటైర్డ్ మున్సిపల్ కమీషనర్ ఇంద్రసేనారెడ్డి, కొత్తకొండ ఆలయ కమిటి అధ్యక్షులు కుమారస్వామి, కార్యదర్శి రఘునారెడ్డి, కోశాధికారి గుత్తికోండ నారాయణ, కాలనీ అభివృద్ధి కమిటీ కార్యదర్శి బోమ్మెర రమేశ్, కార్యవర్గ సభ్యులు సంపెట రాఘవులు, రవిందర్ రెడ్డి, కాలనీవాసులు మల్లారెడ్డి, రాజిరెడ్డి, పాలకుర్తి సదానందం, వేవ్ సింగ్, రఘురాములు, సుధాకర్ రెడ్డి, రాచర్ల కిరణ్, లక్కిరెడ్డి, కిరణ కుమార్, రామకృష్ణ, రమేశ్, రామ్ గోపాల్‌రెడ్డి, సంజీవ రెడ్డి, దేవేందర్ రావు, రాంగోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, రంజిత్, సదాశివరెడ్డి, కుసుమ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి




ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఎటువంటి అనుమతులు తీసుకోకుండా కొంత మంది విద్యను వ్యాపారంగా మార్చుతూ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలను మూసివేయాలని, ప్రభుత్వ నిబంధనలకు బేఖాతరు చేస్తూ అక్రమంగా అధిక ఫీజులు, పుస్తకాల పేరుతో దోపిడి చేస్తున్న విద్యాసంస్థల అనుమతులు రద్దు చేయాలని లంబాడా స్టూడెంట్ ఫెడరేషన్ ఎల్ఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోతు వెంకన్న నాయక్ ఆధ్వర్యంలో వరంగల్ అడీషనల్ కలెక్టర్ అశ్వినికి సోమవారం వారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని విచ్చలవిడిగా ఫీజుల పేరుతో వ్యాపారం చేస్తున్న విద్యార్థుల యొక్క ఫర్మిషన్‌లు రద్దు చేయాలని అదేవిధంగా పర్మిషన్‌లు లేకుండా నడిపిస్తున్న విద్యాంస్థల యజమాన్యంపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఎల్ఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా లంబాడ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు మాలోతు వెంకన్ననాయక్‌డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య శ్రావణ్‌నాయక్, ఎల్‌హెచ్‌ఎఫ్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంగోతు ప్రశాంత్‌నాయక్, రవినాయక్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# సుఖీభవ సేవా సమితి ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమం

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: గ్రేటర్ వరంగల్ మహానగరం 28వ డివిజన్‌లోని బట్టల బజార్ ప్లైఓవర్ వద్ద సుఖీభవ సేవ సమితి ఆధ్వర్యంలో పౌర్ణమి రోజున మహాఅన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం విశేషం.

ఈ క్రమంలోనే సోమవారం గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో దాదాపు 900 మందికి పైగా పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సుఖీభవ సేవాసమితి నిర్వాహకులు, వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# 5న స్పోర్ట్స్ స్కూల్ విధ్యార్థుల ఎంపిక



భీమదేవరపల్లి జూలై3 ప్రభాతవార్త: తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ విధ్యార్థుల ఎంపిక ఈనెల 5న మండల కేంద్రంలో జరుగుతుందని ఎంఈవో వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ నాలుగు ఐదు తరగతి చదువుతున్న విధ్యార్థులను ఈనెల 5న మండల ప్రాథమిక పాఠశాల క్రీడా మైదానంలో ఎంపిక పోటీలు వ్యాయమ ఉపాధ్యాయ ఆద్వర్యంలో జరుగుతాయని ఎంపికలో పాల్గొనే విధ్యార్థులు 2022.23 విధ్యా సంవత్సరంలో మూడో తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని అన్నారు. సెప్టెంబర్ 1 2013 నుండి ఆగష్టు 31 2014లోపు జన్మించి ఉండాలని ఎంఈవో తెలిపారు.

# నిర్దేశిత ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలి

-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** నిర్దేశిత ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి, సీఎంఆర్ రైస్, బీసీ కులవృత్తుల ఆర్థిక సహాయం, గొర్రెలపంపిణీ, గ్రామపంచా యతీ భవనాల నిర్మాణం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్‌లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ పోడుభూముల పట్టా పంపిణీ కార్యక్రమాన్ని మరో నాలుగురోజుల్లో పూర్తిచేయాలని, ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో మూడువేల ఇండ్ల చొప్పున గృహలక్ష్మీ కింద లబ్ధిదారులను ఎంపికచేయాలని, గృహలక్ష్మీ పథకం కింద మూడు విడతల్లో లక్షరూపాయల చొప్పున మొత్తం మూడులక్షల ఆర్థికసాయం అందుతుందని అన్నారు. జిల్లాలో ఎరువులు, విత్తనాల కొరత రాకుండా కలెక్టర్ ప్రత్యేక మానిటరింగ్ చేయాలని, ధరణిలో నూతన పట్టాదారుల బ్యాంకు వివరాలు సేకరించి అప్‌డేట్ చేయాలని సీఎస్ సూచించారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన గ్రామ పంచాయతీ భవనాలు త్వరితగతిన గ్రౌండింగ్ పూర్తి చేయాలని సీఎస్ సూచించారు. గ్రామాలలో నిర్మించిన శ్మశాన వాటికలో తాగునీటి సరఫరా, విద్యుత్‌సౌకర్యం ఉండేవిధంగా చర్యలు తీసుకో వాలని సీఎస్ పేర్కొన్నారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఎరువులు, విత్తనాల కొరత రాకుండా ప్రత్యేక మానిటరింగ్ చేయాలని, ప్రతీరోజు స్టాక్ వివరాల సమాచారం అందించాలని, ఎక్కడా కొరత రాకుండా జాగ్రత్త వహించాలని, ప్రణాళిక ప్రకారం అవసరమైన మేర ఎరువులు, విత్తనాలు ముందస్తుగా అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. విత్తనాల నాణ్యత అంశంలో కఠినంగా వ్యవహరించాలని, నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయుటకు అధికారులు పనిచేయాలని ఆదేశించారు. వీడియో సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, జిల్లా ఉద్యానవనశాఖ అధికారిని కెఆర్.లత, జిల్లా పశుసంవర్ధక శాక అధికారి డాక్టర్ మనోహర్, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, జడ్పీ సీఈవో వసంత, జిల్లా పౌరసరఫరాల అధికారిణి ఎం.రోజారాణి, డబుల్ బెడ్‌రూమ్ ఈఈ దామోదర్‌రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి సహకరించాలి..



**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 3 ప్రభాతవార్త :** స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ఆరవ వార్డులో వార్డుసభ్యుడు కొలిపాక వేణు ఆధ్వర్యంలో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ టి.సురేష్‌కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కొరకు సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతిలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సహకారంతో అంతర్గత సీసీరోడ్ల నిర్మాణం, డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టి గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. అందులో భాగంగా ఆర వార్డులో నాలుగులక్షల జీపీ నిధులతో సీసీరోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. వార్డుసభ్యులు వారి వారి వార్డులలోని సమస్యలను తనదృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా గ్రామస్తులు గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంచుటకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గన్ను నర్సింహులు, ఈవో సత్యనారాయణ, వార్డుసభ్యులు కొలిపాక వేణు, కుంభం నరేందర్, కొంగరి మధు, కాలనీ వాసులు నీల పరుశరాములు, పొన్నం నాగరాజు, శాగ భిక్షపతి, పెసరు శ్రీను, దొంతరబోయిన భిక్షపతి, నక్కకుమార్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డిపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి




**రఘునాథపల్లి, జూలై 3 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డిపై సీపీఎం, సీఐటీయు నాయకులు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కావటి యాదగిరి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని బాల్నె ఉదయ్ అధ్యక్షతన సీపీఐ, ఏఐటీయుసీ ముఖ్య కార్యకర్తల సమా వేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కావటి యాదగిరి పాల్గొని మాట్లాడుతూ జనగామ వ్యవసాయ గ్రీన్ మార్కెట్‌లో ఉన్న రెండు సంఘాలు ఏఐటీయుసీ అనుబంధ సంఘంగా ఉన్నాయన్నారు. సీఐటీయు అనేది అక్కడ లేదన్నారు. ఏఐటీయుసీ గద్దెను సీపీఎం, సీఐటీయు నాయకులు కూల్చారని ఆయన మండిపడ్డారు. పైగా మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డిపై సీపీఎం, సీఐటీయు నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 2007సంవత్సరంలో మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి సీపీఎం పార్టీకి రాజీనామా చేసి తనదై శైలిలో కార్మికవర్గం పట్ల చేస్తున్న కృషికి కొందరు వామపక్ష ఐక్యతకు విఘాతం కలిగించాలని చూడటం సిగ్గుచేటన్నారు. సీపీఎంజిల్లా కార్య దర్శి కనకారెడ్డి సారథ్యంలో గ్రూపు రాజకీయాలతో విసిగిపోయి ఎంతమంది నాయకులు బయటకు వెళ్లిపోయారో వారే తెలుసుకోవాలన్నారు. ఇప్పటికైనా సీపీఎం, సీఐటీయు నాయకులు మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డిపై దుష్ప్రచారాలు మానుకోకపోతే కార్మికులే తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మణికంటి సోమన్న, మల్లేశం, నర్సింగరావు, నగేష్, ఎల్లయ్య, ముప్పిడి ఎల్లయ్య, ఉప్పలయ్య, శశిరేఖ, జయమ్మ, తూడి శ్రీను, కమ్మల వెంకన్న, చీమల రవి, లింగాల రాములు పాల్గొన్నారు.

# శాకాంబరీ దేవీ అలంకారంలో శ్రీచండికా అమ్మవారు



**పాలకుర్తి, జూలై 3 ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని శ్రీచండిక అమ్మవారి దేవాలయంలో పార్వతీదేవి శాకాంబరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. సోమవారం ఆషాడ శుద్ధ పౌర్ణమి శాకాంబరీ దేవి చివరి రోజు సందర్భంగా ప్రథమ సంవత్సరంలో అమ్మవారి ప్రతిష్టాపన పురస్కరించుకుని సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, శ్రీసూక్త పూజ విధానం, విశేష అలంకరణ, మూడుక్వింటాళ్ల కూరగాయలు, ఆకు కూరలతో అమ్మవారిని శాకాంబరీదేవిగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, ఆలయ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, అర్చకులు, ధర్మకర్తలు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలి



**చిల్పూర్, జూలై 3 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని పల్లగుట్ట గ్రామంలో ముదిరాజ్ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పట్టల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి వరంగల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘ జిల్లా డైరెక్టర్ నీలరాజు, ముందుగా అధ్యక్షులు రమేష్, గ్రామంలో ముదిరాజ్‌ల సమస్యలను తెలియచేశారు. అనంతరం నీలరాజు మాట్లాడుతూ నూతన సభ్యత్వాలు మహిళా సంఘం ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో మిషన్ కాకతీయ చెరువుల పునరుద్దరణ చేయడం జరిగిందని, చేపల ఉత్పత్తికూడా బాగా జరిగిందని ముదిరాజులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ఆశిస్తున్నానని, 200కుటుంబాలు గల ముదిరాజ్ ముద్దుబిడ్డలు చనిపోతే దహన సంస్కారాలు చేయడానికి స్మశానవాటిక ఐదుకిలోమీటర్ల దూరంలో ఉండడం కడు దుర్భరం అని, అలాగే చెరువు శిఖం భూముల్లో మట్టిపోయడం చాలా దారుణమైన పరిస్థితి అని ఎక్కడికక్కడ చెరువుల్లో మట్టిపోస్తే చెరువులు కూడకపోయి వర్షం నీరు వరదలై ఊర్లకు ముంచుతుందన్నారు. అలాగే మట్టిపోయడం వల్ల మత్స్యకారుల జీవనాధారం అయిన చేపల పెంపకంకు ఇబ్బందికలుగుతుందని, సమస్యలను శాసనమండలి డిప్యూటీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో గోరంట్ల యాదగిరి, ఊరడి శ్రీనివాస్, యాకరాజు, పిట్టల మహేందర్, చెక్క మధు, నాగరాజు, అశోక్, సాంబరాజు, శ్రీకాంత్, బోయిని రవి, రాజు, సాంబరాజు పాల్గొన్నారు.

# దాతల సహకారం మరువలేనిది



**జఫర్‌గడ్, జూలై 3 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకోసం దాతలు చేస్తున్న సహకారాలు మరువలేనివని నోడల్ ఆఫీసర్ పర్వేజ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ జఫర్‌గడ్ పాఠశాలలో క్రెడాయ్ వరంగల్ వారి ఆర్థిక సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా రూ.52వేలు విలువ చేసే స్కూల్ బ్యాగ్‌లు, బెల్ట్ టైస్ అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జఫర్‌గడ్ మండలం నోడల్ ఆఫీసర్ ఎండి. పర్వేజ్ మాట్లాడుతూ క్రెడాయ్ వరంగల్ వారు చేస్తున్న సేవను కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం కోసం ప్రతీ ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్.గణేష్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, వేణుగోపాల్, ప్రతాప్, శ్రీలత, సుస్మిత పాల్గొన్నారు.

# జనగామ జిల్లా గణాంక దర్శిని విడుదల




**జనగామ టౌన్, జూలై 3 ప్రభాతవార్త :** హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్-జనగామ జిల్లా 2022(జిల్లా గణాంక దర్శిని) పుస్తకాన్ని సోమవారం జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య కలెక్టరేట్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈసందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఆధ్వర్యంలోజరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ గణాంక దర్శినిలో జిల్లాలోని జనాభా, వాతావరణం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, విద్య, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్, పబ్లిక్ ఫైనాన్స్, జిల్లా ఆర్థిక వ్యవస్థ, సామాజిక బాధ్యత తదితర అంశాలను పొందుపర్చారని అన్నారు. దీనిని రూపొందించిన ముఖ్యప్రణాళిక అధికారిని, వారి బృందాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు సమ్మె నోటీసు అందించిన జీపీ ఉద్యోగులు



బచ్చన్నపేట, జూలై 3 ప్రభాతవార్త : తమ న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం గ్రామపంచాయతీ ఉద్యోగులు ఎంపీడీవో రఘురామకృష్ణకు సమ్మె నోటీసు అందించారు. ఉద్యోగుల సంఘం జనగామ జిల్లా జేఏసీ నాయకులు కొమురెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఎంపీడీవో కార్యాలయంకు వెళ్లి ఈనెల 6నుంచి తలపెట్టిన సమ్మెకు సహకారం అందించాలని కోరారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని, పీఆర్సీ ప్రకారం సిబ్బందికి నెలకు రూ.19వేలు చెల్లించాలని, జీవో 60ప్రకారం వేతనాలు అందించాలని, స్వీపర్లకు నెలకు రూ.15,600, కారోబార్లు, బిల్‌కలెక్టర్లకు ఇతర స్కిల్ వర్కర్లకు రూ.19,500 చెల్లించాలని కోరారు. అదేవిధంగా పంచాయతీ కారోబార్లు, బిల్‌కలెక్టర్లను పంచాయతీ అసిస్టెంట్లుగా నియమించాలన్నారు. జీవో 59ని రద్దుచేయాలని, మల్టి పర్పస్ విధానం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాత పద్ధతిలోనే వివిధ కేటగిరిలకు చెందిన వారిని యధావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పై డిమాండ్ల సాధనకు ఈనెల 6నుంచి మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో పంచాయతీ ఉద్యోగులు ప్రభాకర్, నాగయ్య, బాబుగౌడ్, లలిత, శ్రీనివాస్, రాజిరెడ్డి, కిష్టయ్య పాల్గొన్నారు.

## విజ్‌డమ్ పాఠశాలలో బాలబాలికలకు ప్లాస్టిక్ నిర్మూల పైన అవగాహన కార్యక్రమం




నర్సంపేట, జులై 3, ప్రభాతవార్త అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీడే సందర్భంగా స్థానిక స్వయం కృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విజ్‌డమ్ పాఠశాలలో బాలబాలికలకు ప్లాస్టిక్ నిర్మూల పైన అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపల్ ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత నూతన సమాజం కొరకు ప్రతీ ఒక్కరూ పాటు పడాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ సహాయం అందిస్తాయి కాని అవి మన భూమిని కలుషితం చేస్తున్నాయి. కాబట్టి ప్లాస్టిక్ సంచులను తగ్గిద్దాం, విస్మరిద్దాం అని తెలిపారు. జీవ శైతిల్యం చెందే పదార్థాలను వాడదాం, ప్లాస్టిక్ వాడకం తగ్గిద్దాం. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరినారు. ప్లాస్టిక్ సంచుల వాడకం విడనాడి క్లాత్‌తో తయారుచేసిన సంచులనే వాడాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావిద్, ప్రిన్సిపల్ ప్రకాష్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఉపాధ్యాయ సిబ్బంది మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

## 8న బీజేపీ చలో వరంగల్‌కు వేలాదిగా తరలిరండి



పాలకుర్తి, జూలై 3 ప్రభాతవార్త : ఈనెల 8వ తేదీన ప్రధాని నరేంద్రమోదీ వరంగల్ పర్యటనను పురస్కరించుకుని హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలగ్రౌండ్స్‌లో నిర్వహించే సేవాసు పరిపాలన బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దగాని సోమయ్య రామ్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పేదల వ్యతిరేక వైఖరిని ఎండగట్టే విధంగా బీజేపీ శ్రేణులు క్షేత్రస్థాయిలో కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు దామోదర్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీమాన్, మారం రవికుమార్, నిరంజన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దుంపల సంపత్, రామారావు, సోమేశ్వర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రేయినర్ సర్టిఫికెట్ అందుకున్న సతీష్



స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 3 ప్రభాతవార్త : ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మినర్వా హోటల్‌లో జరిగిన ట్రేని -ట్రేయినర్ వర్క్‌షాపులో మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన మందపురం సతీష్ ట్రేయినర్ సర్టిఫికెట్ పొందడం జరిగింది. ఈసందర్భంగా సోమవారం సతీష్ మాట్లాడుతూ ఇంపాక్ట్ ఫౌండేషన్ చేపట్టిన ఇంటికో స్పీకర్.. ఊరికో ట్రెయినర్ కార్యక్రమంలో భాగంగా గతంలో 30రోజులపాటు ఆన్‌లైన్‌లో శిక్షణ తరగతులు నిర్వహించి ఇందులో క్వాలిఫై అయిన స్పీకర్లకు రెండురోజుల పాటు సికింద్రాబాద్‌లో మినర్వా హోటల్‌లో ట్రెయినింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ట్రెయినింగ్ కి ఫౌండేషన్ ఫౌండర్ గంపా నాగేశ్వర్ మార్గదర్శనం చేయగా కోఆర్డినేటర్ సీనియర్ సైకాలజిస్ట్ అండ్ మోటివేషనల్ స్పీకర్ నలినీ వారి ట్రెయినర్స్ సుధీరన, శ్యాంరాథోడ్, మహేష్, శ్రీనివాస్, యాదగిరి, రాజశేఖర్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఫ్2 సినిమా ఫేం ప్రదీప్, ఫీదా ఫేం గీతా భాస్కర్ హాజరై సర్టిఫికెట్లను అందించారని తెలిపారు. ఆనందంగా ఉందని సతీష్ తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఇమాన్యుయల్ రాజు ఆర్థికసాయం



స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 3 ప్రభాతవార్త : డివిజన్‌కేంద్రానికి చెందిన గుంటి లక్ష్మీ, మాచర్ల వెంకటమ్మ అలాగే మాజీ ఎంపీటీసీ గట్టు రమేష్ మాతృమూర్తి గట్టు రాజమ్మ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందారు. ఈసందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకుడు సింగపురం ఇమాన్యుయల్ రాజు సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య గ్రామశాఖ అధ్యక్షులు నీల వెంకటేశ్వర్లు, సీనియర్‌నాయకులు మార్క శ్రీనివాస్, గట్టు కోటి, నక్క పాపయ్య పాల్గొన్నారు.

## మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి



కొడకండ్ల, జూలై 3 ప్రభాతవార్త : మండలకేంద్రంలో మంగళవారం మండలపార్టీ కార్యాలయంలో జరిగే మంత్రి దయాకర్‌రావు జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని సోమవారం మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం ఉదయం 8గంటలకు లక్ష్మక్కపల్లి గ్రామంలో అభయాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజ కార్యక్రమం అనంతరం కొడకండ్ల మండలపార్టీ కార్యాలయంలో 9.30గంటలకు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని, మండల పార్టీ ప్రజాప్రతినిధులు, అన్నిగ్రామాలల నుంచి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని భలోపేతం చేయాలి



దుగ్గొండి, జూలై 3, ప్రభాతవార్త గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పాటుపడాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని మైసంపల్లి గ్రామంలో సోమవారం హాత్‌సే హాత్ జోడో యాత్రం కార్యక్రమంలో భాగంగా దొంతి మాధవరెడ్డి మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాభోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి నిరుపేదకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం వస్తుందన్నారు కానీ ఒక్కటి కూడా రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో తోకల శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రల్ల బాబు, వేముల ఇంద్రదేవ్, కొలిపాక బిక్షపతి, బొనగాని ఆగయ్య, సౌదారపు బాలయ్య, కొలిపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బచ్చన్నపేటలో విద్యుత్‌సరఫరా నిలిపివేత

బచ్చన్నపేట, జూలై 3 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని బచ్చన్నపేటలో ఉదయం 8.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటలకు విద్యుత్‌సరఫరా నిలిపి వేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రాజు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బచ్చన్నపేట సబ్‌స్టేషన్‌లో 11కేవీ మెయింటనెన్స్, ట్రీకట్టింగన ఉండడం వల్ల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు, వినియోగదారులు ఈ విషయంలో సహకారం అందించాలని కోరారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పేద ప్రజల సమస్యల పరిష్కారానికై శ్రమిస్తాం : ఎమ్మెల్యే

*పాల్వంచ, జూలై 3 - ప్రభాతవార్త:*

పేద ప్రజల సమస్యల పరిష్కారానికై నిత్యం శ్రమిస్తానని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని వికలాంగులకాలనీలో సెప్టెంబర్ 2021 సంవత్సరంలో వచ్చిన వరదల్లో శనగరవి కుమార్తె అంజలి కొట్టుకుపోయి మరణించింది. ప్రభుత్వం ద్వారా ఆ కుటుంబానికి వనమా రూ.4 లక్షల చెక్కును అందజేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే తన ధ్యేయం అని అన్నారు. వనమా రాఘవేందర్‌రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, తహసీల్దార్ రంగా ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మహిపతి రామలింగం, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు,



బండి చిన్న వెంకటేశ్వర్లు, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్‌లు పాల్గొన్నారు.

## తపాల భీమాను సద్వినియోగం చేసుకోవాలి..

### -కాటారం ఇంచార్జ్ సర్పంచ్ నాయిని శ్రీనివాస్

*కాటారం, జూలై 3, ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరూ ప్రమాద భీమా చేయించుకోవడం ముఖ్యమని, 18సంవత్సరాల నుండి 65సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం, పోస్టాఫీసు ద్వారా కేవలం రూ.396తో రూ.10లక్షల ప్రమాద కల్పించబడుతుందని కాటారం ఇంచార్జ్ సర్పంచ్ నాయిని శ్రీనివాస్ తెలిపారు. ప్రమాదం వలన అంగవైకల్యం కలిగిన రూ.10లక్షలు చెల్లించనున్నట్లు వారు తెలిపారు. ఆసుపత్రిలో తీవ్ర గాయాలతో ఉన్నట్లయితే రూ.60వేల వరకు ఆసుపత్రి బిల్లు చెల్లించబడునట్లు వారు తెలిపారు. ఇది వరకు ఖాతా లేని వారికి రూ.200లతో ఖాతా తీయబడునని అన్నారు. నేడు కాటారం గ్రామంలోని అంగడి బజార్ వద్ద అలాగే పోస్టాఫీస్, బాలాజీ స్వీట్ హౌజ్ వద్ద భీమా కోసం శిభిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పూర్తి వివరాలకు సంబంధిత పోస్ట్‌మన్‌ని సంప్రదించాలని సర్పంచ్ నాయిని శ్రీనివాస్ వివరించారు. కావున ఇట్టి అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## ఇంటి నిర్మాణ పునాది ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

*గణపురం, జూలై 3, ప్రభాతవార్త*

మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మాధవరావుపల్లి కాలనీలో ఇంటి నిర్మాణ పునాది ధ్వంసం చేసిన కేసులో సోమవారం ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మ్యాక అభినవ్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం..మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధి మాధవరావుపల్లి కాలనీలో గట్టు రవీందర్ తన ప్లాట్‌లో ఇంటి నిర్మాణం కొరకు చేపడుతున్న పునాదిని మండలకేంద్రానికి చెందిన బూర రమేష్ అక్రమంగా ధ్వంసం చేశారనీ స్థానిక పోలీస్ స్టేషన్‌లో గట్టు రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అభినవ్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ అభినవ్ మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆర్యవైశ్య మహిళ మహాసభ ఆధ్వర్యంలో పూజలు

*పాల్వంచ, జూలై 3 - ప్రభాతవార్త:*

ఆర్యవైశ్య మహిళ మహాసభ ఆధ్వర్యంలో బొల్లోరుగూడెంలోని లలిత కామేశ్వరి ఆలయంలో ఉన్న వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పాల్వంచలో మొట్టమొదటి సారిగా మహిళలందరూ కలిసి ఆషాడమాసం సందర్భంగా వాసవీమాత అమ్మవారికి ఒడిబియనయం నింపే కార్యక్రమం చేశారు. ఈ వడిబొయ్యం నింపే కార్యక్రమం చేసి అమ్మవారికి కుంకుమ పూజలు కూడా జరిపించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెండ్యాల రోజాలక్ష్మీ, చలువాది రాజ్యలక్ష్మీ, జూలూరి మణి, కల్పన, దీప్తి కొప్పరపు సౌజన్య, హిమశ్రీ, చిల్లంచర్ల అనిత తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు

*పాల్వంచ, జూలై 3 - ప్రభాతవార్త:*



గురుపౌర్ణమి సందర్భంగా పాత పాల్వంచ షిరిడీ సాయిబాబా దేవాలయంలో ఘనంగా పూజలు జరిగాయి. ఈ పూజల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని ఆలయ పూజారి పురాణం సుమన్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన 11 రకాల అభిషేకాలు, పంచామృతాభిషేకం, అర్చనలు, ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక హారతి పూజా కార్యక్రమాల్లో పాల్గొని పూజలు చేశారు. అనంతరం వెయ్యి మందికి జరిగిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముత్యాల కోటేశ్వరరావు, వెలివెంటి సుబ్రహ్మణ్యం, బొడునడ రమేష్, గుడపాటి నాగేశ్వరరావు, ముత్యాల రమణమూర్తి, కనగాల రాంబాబు, ముదిగొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్‌స్కూల్‌లో ప్రవేశానికి మండల స్థాయి ఎంపికలు

*జూలూరుపాడు, జూలై 3 - ప్రభాతవార్త:*



మండల విద్యాశాఖాధికారి జి.వెంకట్ ఆధ్వర్యంలో హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి మండల స్థాయిలో ఎంపికలను సోమవారం నిర్వహించారు. 4,5 తరగతులు చదువుతున్న పిల్లలు ఈ ఎంపికల్లో పాల్గొన్నారు. పిల్లలు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు హైస్కూల్ హెచ్‌ఎం శ్రీనివాసరావు, పీడీలు అరుణకుమారి, పీటీలు లక్ష్మణ్, ఆర్‌పీ సాంబశివరావులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

*జూలూరుపాడు, జూలై 3 - ప్రభాతవార్త:*



స్థానిక శిరిడీ సాయి బాబా మందిరంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం మామిడి తోరణాల అలంకరణ అనంతరం బాబాకు పంచామృతాలతో అభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పూజారి శ్రీరామచంద్రమూర్తి మంత్రోచ్చరణాల నడుమ కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు, మహిళలు పూజల్లో పాల్గొన్నారు.

## ఈఎంఆర్‌ఐలో ఉద్యోగ నియామకాలు

*కొత్తగూడెం క్రైం, జూలై 3 - ప్రభాతవార్త:*

ఈఎంఆర్‌ఐ (102) సంస్థలో క్యాప్టెన్ (డ్రైవర్) ఉద్యోగాల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను, ఒక జిరాక్సు సెట్‌ను వెంట తీసుకొని ఇంటర్వ్యూకి హాజరుకావాలని, తప్పనిసరిగా పదవ తరగతి పాసై ఉండాలని, ఎత్తు 5.4 అంగుళాలు ఉండాలని, వయస్సు 22 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎల్‌ఎంవీ బ్యాడ్జ్ కలిగి ఉండవలెనని, అనుభవం కనీసం లైసెన్సుపై 3 సంవత్సరాలు అనుభవం కలిగి ఉండాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పనిచేసే అవకాశం ఉంటుందని, భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. మరింత సమాచారం కోసం 9121003246 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## సహకార సంఘంలో వరి విత్తనాలు విక్రయం

*జూలూరుపాడు, జూలై 3 - ప్రభాతవార్త:*

స్థానిక సహకార సంఘ కార్యాలయంలో మంగళవారం నుంచి రైతులకు వరి విత్తనాలను విక్రయించనున్నట్లు సహకార సంఘం చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి పేర్కొన్నారు. బీపీటీ 2504 విత్తనం 25 కేజీల బస్తా రూ.937.50 ఉందని, విత్తనాలు కావాల్సిన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్సు కాపీలను మండల వ్యవసాయ శాఖ అధికారులకు అందజేసి కూపన్లు పొందాలని చెప్పారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఏరియాజీఎంకు చైర్‌పర్సన్ దంపతుల సన్మానం

*కొత్తగూడెం, జూలై 3 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎంగా ఇల్లెందు నుంచి వచ్చిన శాలెంరాజును కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ దంతపులు ఘనంగా సన్మానించారు. గజమాలతో సన్మానించి గతంలో ఆయన ఇక్కడ పనిచేసిన సమయంలో చేసిన సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. జీకేవోసీ పీవోగా ఉండి ఇల్లెందు ఏరియాకు పదోన్నతిపై జీఎంగా వెళ్లిన ఆయన మరలా కొత్తగూడెం ఏరియాకు జీఎంగా రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు, జోసెఫ్, మురాద్, రవికుమార్, బూర్గుల రాంసింగ్, మైన్ కమిటీ మెంబర్లు గురుస్వామి, అక్బర్ పాషా, కేవీ రమణ, లక్ష్మణ్‌రావు, రాజీర్, ఈశ్వర్‌లు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లల పాఠశాలను ప్రారంభించిన ఎంఈవో

*లక్ష్మీదేవిపల్లి, జూలై 3 - ప్రభాతవార్త:*



మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ లోని ఇందిరానగర్ కాలనీలో సోమవారం ప్రత్యేక అవసరాల పిల్లల పాఠశాల (భవిత సెంటర్)ను కొత్తగూడెం ఎంఈవో జుంకీలాల్ ప్రారంభించారు. ఇందిరాకాలనీ ప్రభుత్వ పాఠశాలకు అనుబంధంగా ఏర్పాటు చేసిన ఈ భవిత సెంటర్ ప్రత్యేక అవసరాల పిల్లల కోసం ప్రభుత్వం సరికొత్త సామాగ్రిని కూడా పంపించింది. ఈ కేంద్రంలో ఇద్దరు టీచర్లతో పాటు ఒక కేర్ టేకర్ కూడా ఉంటారు. గురు పౌర్ణమి సందర్భంగా జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంఈవో జుంకీలాల్‌ను ఘనంగా సన్మానించారు. ఇందిరాకాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం జ్యోతిరాణి సారథ్యంలో టీవీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్, ముజాహిద్ పాషా, చాంద్‌పాషా, గుమలాపురం సత్యనారాయణ, భవిత టీచర్ జానకీ, అంగన్‌వాడీ టీచర్లు పుష్ప, అంజలి, కేర్ టేకర్ రాధిక, మణెమ్మ పాల్గొన్నారు.

# వృద్ధులకు, వితంతులకు నాలుగు వేల పింఛను

### కేంద్ర మాజీమంత్రి బలరాంనాయక్

*ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్*

కాంగ్రెస్‌పార్టీఅధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నెల వృద్దులకు, బీడికార్మికులకు, చేనేత కార్మికులకు, వితంతులకు, వికలాంగులకు ఒంటరిమహిళలకు ,కల్లుగీతకార్మికులకు, ఎయిడ్స్ బాదితులకు, ఫైలేరియా, డయాలసీస్‌పేషెంట్లకు ప్రతినెల రూ 4000( నాలుగువేలు) ఇస్తామని ఖమ్మం సభలో రాహుల్ గాంధీ అందుకు సంబందించిన పోస్టర్‌ను విడుదల చేసిన విషయం విదితమే. సోమవారం జిల్లాకేంద్రంలోని తనక్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేత కేంద్రమాజీమంత్రి బలరాంనాయక్ పించన్ల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ



సందర్భంగా అయన మాట్లాడుతూ ఖమ్మంలో జరిగిన జనగర్జన సభకు మహబూబాబద్ నియోజకవర్గం నుండి బారిగా తరలి వెళ్లి సభను విజయవంతం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు అభిమానులకు పాదాబివందనాలు అన్నాడు. నియోజకవర్గంలో గడపడపకు వెళ్లి వరంగల్ రైతు డిక్లరేషన్ ,యూత్ డిక్లరేషన్‌తో పాటు కాంగ్రెస్ గ్యారంటి చేయూతను వివరిస్తామని త్వరలో అ కార్యచరణను చేపడుతామని తెలిపారు. బిఆర్‌ఎస్ పార్టీ చేస్తున్న అరాచకాలను ప్రజలకు గమనిస్తున్నారని, ఈసారి ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వస్తుందని మొదటగా బారి మెజార్టితో గెలిచేది మానుకోటయే నని ధీమావ్యక్తం చేశాడు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లాకాంగ్రెస్ ఉపాద్యక్షుడుయాదవరెడ్డి, మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు రాధ, ఓబిసి సెల్ జిల్లా అద్యక్షుడు మేకల వీరన్న, ఎస్టీ సెల్ జిల్లా అద్యక్షుడు బానోత్ ప్రసాద్, జిల్లా నాయకులు ఘనపురపు అంజయ్య, యండి హరుణ్ ,నీరుటి లక్ష్మినారాయణ, మాజీ జడ్‌పిటిసిలు జిన్నారెడ్డి వెంటేశ్వర్లు, హెచ్‌వెంటేశ్వర్లు ఉన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించాలి

*మహబూబాబాద్, జూలై3, ప్రభాతవార్త*

ప్రజావాణిలో ప్రజలు అందించిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజలు అందించిన ధరఖాస్తులను స్వీకరించారు. డోర్నకల్ మండలం అమ్మపాలెంకు చెందిన వంకాయల అనిత కొత్తగా రేషన్‌కార్డు ఇప్పించాలని ధరఖాస్తు చేసుకున్నారు. జిల్లాకేంద్రంలోని గోపాలరావునగర్‌కు చెందిన బానోత్ అశోక్ గత 15సంవత్సరాలుగా జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఎక్స్‌రె టెక్నిషియన్‌గా ఔటోసోర్సింగ్‌లో పనిచేస్తున్నానని జిల్లాకు మెడికల్ కాలేజి వచ్చినందున వేరేచోటకి బదిలీ కాకుండా ఐసియు విభాగంలో ఖాళీగా ఉన్న రెడియోగ్రాఫర్ పోస్టుకు బదిలీ చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాలలో స్వచ్ఛతపారామిటర్స్‌ను స్పెషల్ అధికారులు పరిశీలించాలన్నారు. పారిశుద్ద్యం, మన ఊరు, మనబడి పనుల పురోగతిని పరిశీలించాలన్నారు. విద్యాశాఖ అధికారులు సంక్షేమ హాస్టల్స్, స్కూల్స్‌లలో విద్యార్థుల హాజరుశాతాన్ని మెరుగు పరిచేందుకు దృష్టి పెట్టాలన్నారు. ఆర్ఒఎఫ్ఆర్ పోడు భూముల పట్టాలు లబ్ధిదారులకు పంపిణీ సమర్ధవంతంగా నిర్వహించినందుకు జిల్లాలో 14,205 అభ్యర్థులు పాల్గొన్న గ్రూప్-4 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించినందుకు గాను జిల్లా అధికారులకు సిబ్బందికి అభినందనలు తెలిపారు.



ఈ సందర్భంగా ముఖ్య ప్రణాళిక అధికారి సుబ్బారావు ఆధ్వర్యంలో 2021-22 జిల్లా అన్నిశాఖలకు సంబందించిన గణంకాల పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ కె. శశాంక, అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, డేవిడ్‌తో కలసి ఆవిష్కరించారు. ఈ గ్రీవెన్స్ సెల్‌లో డి.ఆర్.డి.ఒ సన్యాసయ్య, జెడ్పిసిఈవో రమాదేవి, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో గుడిసెలు పేదల హక్కు

### -ప్రజాసంఘాల ఐక్యవేధిక రాష్ట్ర కన్వీనర్ సుంకరి వీరయ్య

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై3, ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధ పోరాట వారసురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో కొనసాగుతున్న గుడిసెల పోరాటం దాడులు, దౌర్జన్యాలతో ఆగదని, రాజ్యంగబద్ధంగా భూమిలేని పేదలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకోవడం వారి హక్కు అని ప్రజాసంఘాల పోరాట ఐక్యవేధిక రాష్ట్ర కన్వీనర్ సుంకరి వీరయ్య అన్నారు. సోమవారం మహబూబాబాద్‌లో గుడిసెవాసులు, ప్రజాసంఘాల ఐక్యవేధిక ఆధ్వర్యంలో గునిగంటి రాజన్న, ఆకుల రాజు, మండా రాజన్నల ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి వేల కోట్ల రూపాయలతో గృహాలు నిర్మించుకుంటున్నారని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడానికి మాత్రం చెతులు రావడంలేదని విమర్శించారు. ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న కోటీశ్వరులపై సివిల్ కేసులు పెడుతున్నారని, పేదలపై మాత్రం క్రిమినల్ కేసులు పెడుతున్నారని ఇదెక్కడి న్యాయం అని





ప్రశ్నించారు. నిలువనీడ లేని నిరుపేదలు తడకచాటు కోసం 60గజాల స్థలంలో గుడిసెలు వేసుకుంటే వారిపై అక్రమ కేసులు పెట్టి జైలకు పంపి వేదిస్తున్నారని, వారిని అసహ్యంగా చూస్తున్నారని ఇదేనా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు చేయాల్సిన పని అని ప్రశ్నించారు. సమాజంలో అన్నివర్గాలకు న్యాయం చేసే సామాజిక న్యాయం పాటించాల్సిన అధికార యంత్రాంగం వివక్షపూర్తింగా వ్యవహరిస్తుందన్నారు. స్వాతంత్ర్య పోరాటం చేసిన మహాత్మగాంధీ, రాజ్యంగం రచించిన అంబేద్కర్ సాక్షిగా పరిపాలన చేయాల్సిన అధికారులకు పెద్దలకు లొంగిపోయి పేదలకు అన్యాయం చేస్తూ వారి హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో పోలీస్ యంత్రాంగం పేదల గుడిసెలపై పడి దౌర్జన్యం చేశారని కక్ష్యపూర్తింగా వ్యవహరించి అరెస్ట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ లాఠిచార్జిలతో ఒ మహిళ స్పృహతప్పి పడిపోగా ఆమెను వెంటనే మంచంపై వేసి రోడ్డుపైకి తీసుకొచ్చి ధర్నాచేసి ఆసుపత్రికి తరలించారు. అదే సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్ స్పందించకపోవడం బాధాకరం అన్నారు. గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న జిల్లా కలెక్టర్ గతంలో పనిచేసిన కలెక్టర్‌లు కాకి మాదవరావు, ఎస్.ఆర్ శంకర్‌రావును ఆదర్శంగా తీసుకొని పనిచేసి పేదల పక్షపాతిగా వ్యవహరించాలన్నారు. అనంతరం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాదుల శ్రీనివాస్, సూర్ణపు సోమయ్య, అలువాల వీరయ్య, కుంట ఉపేందర్, సమ్మెట రాజమౌళి, వెంకన్న, దుడ్డెల రాంమూర్తి, ప్రమీల, బొల్లం అశోక్, వెంకన్న, కవిత, శ్రీనివాస్, కుర్ర మహేష్, పాపారావు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ప్రభుత్వ స్థలాలు అందించాలి

*కురవి, జూలై3, ప్రభాతవార్త*

గుడిసెలు వేసుకున్న ప్రతి పేదవాడికి ప్రభుత్వమే పట్టాలకు అందించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గుడిసెవాసులతో కలసి తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశీల్దారు ఎండి రఫికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా పేదలు ఇళ్లులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో విసిగిపోయిన ప్రజలు ఎర్రజెండాల అండతో ప్రభుత్వ స్థలాల్లో పేదలే గుడిసెలు నిర్మించుకుంటున్నారన్నారు. అట్టి స్థలాలను గుర్తించి ప్రభుత్వమే పట్టాలు అందజేయాలన్నారు. 188సర్వే నెంబర్ భూమిలో గుడిసెలు వేసుకున్న ప్రతి పేదవాడికి



భూమి దక్కేవరకు పోరాటం సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కర్ణం రాజన్న, పొగుల శ్రీనివాస్‌గౌడ్, బుర్ర సమ్మయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# బిసి ఉద్యోగుల సంఘం కమిటీ ఎన్నిక

*మహబూబాబాద్, జూలై3, ప్రభాతవార్త*





మహబూబాబాద్ బిసి ఉద్యోగుల సంఘం జిల్లా కన్వినర్‌గా దొంతోజు ఓంకార్, కో కన్వినర్‌గా గునిగంటి శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. ఈ నెల 2వ తేదీన హైద్రాబాద్‌లోని రవీంద్రబారతిలో బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు బాలాచారి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌గౌడ్‌లు ప్రకటించారు. ఈ సందర్బంగా సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.. గౌడ బిసి ఉద్యోగులు సంఘటితంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. వెంటనే బిసి క్రిమిలేయర్‌ను నిలిపివేయాలని కోరారు. క్రిమిలేయర్ అమలుతో ఉద్యోగులు నష్టపోతున్నారన్నారు. అనంతరం నూతన కన్వీనర్, కో కన్వీనర్‌లు మాట్లాడుతూ.. సంఘం బలోపేతానికి తమవంతు కృషిచేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాటుపడాలి

*మహబూబాబాద్, జూలై3, ప్రభాతవార్త*





బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని జిల్లా అదనపు ఎస్పి జోగుల చెన్నయ్య అన్నారు. సోమవారం ఎస్పి శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు చైల్డ్‌ప్రోటెక్షన్ డిపార్ట్‌మెంట్, హెల్త్‌డిపార్ట్‌మెంట్ వివిధ శాఖల అధికారులతో, సిబ్బందితో ముస్కాన్ టిమ్-9 పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎఎస్పి మాట్లాడుతూ.. 18సంవత్సరాల లోపు బాల కార్మికులుగా పనిచేస్తున్న పిల్లలు గొర్రెలు, పశువుల కాపరిగా, కిరాణం, మెకానిక్, హోటళ్లలో పనిచేస్తూ, రోడ్లపై బిక్షాటన చేస్తున్న బాలకార్మికులను గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇప్పించి వారికి అప్పగించడం, స్టేట్‌హోంకు పంపించడం జరుగుతుందన్నారు. ఎవరైనా బలవంతంగా పిల్లలతో బిక్షాటన, వెట్టిచాకిరి చేయిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుస్తులు పంపిణీ

*సీరోలు, జూలై3, ప్రభాతవార్త*



మండలంలోని కంపెల్లితండా పాఠశాలలో సోమవారం విద్యార్థులకు దుస్తులు, టై, బెల్ట్ ఉచితంగా అందజేసినట్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కె. లక్ష్మినారాయణ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలలను సందర్శించి రిజిస్టర్లు, రికార్డ్స్, తనిఖీ చేసి తెలుగు, ఆంగ్లంలో విద్యార్థుల పట్టణ సామర్థ్యాన్ని పరిశీలించి ఉపాద్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి నవీన్‌కుమార్, కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాద్యాయులు శ్రీనివాస్, వెంకన్న, భవాని, పద్మజ, ఉషారాణి, హారిక, కల్పన, రమ్య, సుభాషిణి, షాహీన్, ఆశ్వని తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్‌ల ఎంపిక

*మరిపెడ, జూలై3, ప్రభాతవార్త*

ఈ నెల 5వ తేదీన మరిపెడ మండలస్థాయి స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్ ఎంపిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతుందని మండల ఇంచార్జి విద్యాశాఖ అధికారి భూక్య పూల్‌సింగ్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. నాల్గవ తరగతి విద్యార్థులు 1.09.2013 నుండి 31.08.2014 మద్య జన్మించి మూడవ తరగతి ఉత్తీర్ణులైన వారు మాత్రమే, ఐదవ తరగతిలో 1.09.2012నుండి 31.08.2013 మద్య జన్మించి నాల్గవ తరగతి అర్హత సాదించినవారు మాత్రమే అర్హులన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు స్టడి, పుట్టినరోజు దృవీకరణ పత్రంతో ఫిజికల్ టెస్‌టన ప్రావీణ్యం ఆధారంగా జిల్లాస్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు స్థానిక ప్రధానోపాద్యాయుడు ఈ. అనంతరావు, డిఎస్ శంకర్‌నాయక్‌లను సంప్రదించాలన్నారు.

# పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేద్దాం....

**-కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు అందుబాటులో ఉంటాను**

**-పాలకుర్తి ప్రజల గుండెచప్పుడు అవుతా.**

**-పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి**



**తొర్రూరు జులై 03;ప్రభాతవార్త;** పాలకుర్తి నియోజకవర్గంలో కార్యకర్తలు,నాయకులు,యువకులు అందరు కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగరవేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి ఝాన్సీ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక విశ్రాంతి భవనంలో కాంగ్రెస్ పార్టి నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించినందుకు రాహుల్ గాంధీకి,రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.అధికారపార్టీ వారు ఎన్ని ఇబ్బందులు పెట్టిన కాంగ్రెస్‌పై ఉన్న అభిమానంతో ఆదివారం ఖమ్మంలో జరిగిన జనగర్జన సభను కనివినిఎరుగని రీతిలో విజయవంతం చేసిన కార్యకర్తలకు,నాయకులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాజకీయాలు నాకు కొత్తకావచ్చు కానీ పాలకుర్తి ప్రజలు నాకు కొత్త కాదని అన్నారు.మేము ఏదోఆశించి రాజకీయాలలోకి రావలని అనుకోవడం లేదని ప్రజలకు సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో మీ ముందుకు వస్తూన్నానని తెలిపారు. 30సంవత్సరాల నుండి అమెరికాలో వివిధ బిజినేస్ నిర్వహించి వైద్యరరంగంలో అమెరికాలో అనేక సేవాకార్యక్రమాలు అందించడంతో పాటు పేద ప్రజల కోసం ఇప్పటి వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు నల్లగొండ,ఖమ్మం జిల్లాలో అనేక సేవాకార్యక్రమాలను నిర్వహించి హాస్పిటల్‌తో పాటు పాఠశాల భవనాలను సొంత ఖర్చులతో నిర్మించడం జరిగిందని తెలిపారు.అదే విధంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ దవాఖానతో పాటు చెర్లపాలెం గ్రామంలో పాఠశాలను,సొంత భూములు డబుల్ బెడ్‌రూం నిర్మాణం కొరకు భూమి కూడ ఇచ్చామని తెలిపారు.నేను నా భర్త పాలకుర్తి ప్రజల కొరకు మిగిలి ఉన్న జీవితాన్ని ఇక్కడే ప్రజలతోనే గడుపుతామని తెలిపారు.పాలకుర్తి ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటు వారి గుండె చప్పుడును అవుతానని తెలిపారు.రాజకీయాలతో పాటు సేవాకార్యక్రమాలను కొనసాగిస్తానని ప్రజల సేవ చేయడానికి తాము ప్రత్యక్షంగా రాజకీయాలలోకి వచ్చానని మీ ఇంటి ఆడబిడ్డగా దీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాటీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్,ఏఎంసి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి,తొర్రూరు,పాలకుర్తి దేవరుప్పల, రాయపర్తి,పెద్దవంగర,కొడకండ్ల,మండలాల అధ్యక్షులు జక్కుల రామ్‌రెడ్డి,చెవిటి సధాకర్,గిరగాని కుమారస్వామి,పెద్ది కృష్ణమూర్తి, కౌన్సిలర్లు రాము,సినీయర్ నాయకులు దామోదర్ రెడ్డి,నాయకులు చాపల బాపురెడ్డి,హనుమాండ్ల తిరుపతి రెడ్డి,కందాడి అచ్చిరెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్,బొలగాని శ్రీనివాస్,బిక్షం,మేకల కుమార్, లాక్యనాయక్, నరేష్,వేణు,కృష్ణ,మురళి తదితరులు

## స్పందనలో విద్యార్థినీలకు మహేంది కార్యక్రమం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**




యైటింక్లయిన్‌కాలనీలోని స్పందన మోడల్ స్కూల్‌లో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని విద్యార్థినీలకు మహేందీ కార్యక్రమాన్ని సోమవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలకు ఉపాధ్యాయినీలు గోరింటాకు పెట్టి ఆషాడ మాస విశిష్టతను వివరించారు. విద్యార్థినీలు ఉత్సాహంగా గోరింటాకు పెట్టుకొని పాఠశాలలో సందడి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ రావు, ఉపాధ్యాయులు వనిత, సుధారాణి, రిజ్వానా, అరుణ, జ్యోతి, అనూష, సూరజా తదితరులున్నారు.

## వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు జలాభిషేకం

**చందుర్తి, ప్రభాతవార్త :**

వర్షాకాలం ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నప్పటికీ నేటికి పూర్తిస్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు నాటిన పత్తి మొలకలు ఎండిపోతున్నాయని, వరుణుడు కరుణించి వర్షాలు కురిపించాలని చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన మహిళలు గ్రామ దేవతలకు సోమవారం జలాభిషేకం చేశారు. గ్రామ సర్పంచి అంబీరు కల్పన–నరేష్ ఆధ్వర్యంలో మహిళలు గ్రామంలోని హనుమాన్, పోచమ్మతల్లి, లక్ష్మినరసింహస్వామి ఆలయాల్లో మంచినీరుతో జలాభిషేకం చేశారు. అనంతరం గ్రామంలో నీటి బిందెలను పెట్టి బతుకమ్మ ఆడారు.

## చిన్నారి సిద్దార్థ్‌ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన చల్లా

**రామగిరి–ప్రభాతవార్త**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన చిన్నారి కారుపాకల సిద్దార్థ్ ని హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి.రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారుపాకల సతీష్ (35) అతని కొడుకు కారుపాకల సిద్దార్థ్ ని లారీ ఢీ కొట్టడంతో కారుపాకల సతీష్ అక్కడికక్కడే మృతి చెందగా అతని కొడుకు కారుపాకల సిద్దార్థ్ (06) రెండు కాళ్ళు నుజ్జు నుజ్జు అయ్యాయి.వెంటనే స్థానికులు సిద్దార్థ్ ని హుటాహుటిన హైదరాబాద్ లోని గాంధీ హాస్పిటల్ కి తరలించారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి గాంధీ హాస్పిటల్ కి వెళ్ళి చికిత్స పొందుతున్న చిన్నారి కారుపాకల సిద్దార్థ్ ని పరామర్శించారు.వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని చెప్పి,సిద్దార్థ్ త్వరగా కోలుకోవాలని వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 ఆర్థిక సహాయం అందించారు.

## తహసీల్దార్ కార్యాలయంలో జనహిత

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**

జనహిత కార్యక్రమం ద్వారా రెవెన్యూ సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చని తహసీల్దార్ విజయలలిత తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం తహసీల్దార్ కార్యాలయంలో జనహిత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజల వద్ద నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సమస్యల పరిష్కారం చేస్తామన్నారు. జనహితలో సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చని సూచించారు. ఫిర్యాదు చేసేందుకు వచ్చిన బాధితుల పట్ల తహసీల్దార్ విజయ లలిత వ్యవహరించిన తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదిదారున్ని కూర్చులో కూర్చొబెట్టి, సమస్యలను పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు.

# తొర్రూరు వార్త

## బాధిత కుటుంబాలకు ఉషాదాయకర్‌రావు పరామర్శ

**తొర్రూరు రూరల్, జూలై03, ప్రభాతవార్త**



మండలంలోని పొలెపల్లి గ్రామానికి చెందిన పులిగుజ్జ సురేష్ చాపల వేటకు వెళ్లి ప్రమాధవశాత్తు మరణించాడు. గుండెపోటుతో పందుల రాములు మరణించగా విషయం తెలుసుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అందుబాటులో లేకపోవడంతో సతీమణి ఉషా దయాకర్‌రావు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాలకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ పసుమర్తి శాంత, పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ అంకుష్, గ్రామసర్పంచ్ పందుల యాకయ్య, గ్రామాపార్టీ అధ్యక్షుడు గజ్జి యాకయ్య, నాయకులు పులి వెంకన్న, సోమలింగం, రవి, రామ్మూర్తి, వెంకన్న, సోమయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్, వెంకన్న, రాము, మోర రామ్మూర్తి, కమల తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జిఎం అభినందనలు, ప్రశంసా పత్రాలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



జెఎన్‌టియు మంథని మైనింగ్ ఇంజనీరింగ్ విద్యార్థులను సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ సోమవారం తన ఛాంబర్‌లో అభినందిస్తూ ప్రశంసా పత్రాలను అందజేశారు. జిడికె 7ఎల్ఇపి గనిని పర్యాటక కేంద్రంగా తయారు చేసినప్పుడు గనిని వీక్షకుల సందర్శనకు వచ్చినప్పుడు వారికి పూర్తి అవగాహన కల్పించి, వెలుపల భూగర్భగని యొక్క నమూనాను కళ్లకు కట్టినట్లు రెండు నమూనాలు వర్చువల్ కోల్ మైన్, షాఫ్ట వైడింగ్ సిస్టంను తయారు చేసినందుకు గాను జిఎం వారిని అభినందించారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ తదితరులున్నారు.

## అన్నప్రసాద వితరణ

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

గురు పౌర్ణమి సంద ర్భంగా శ్రీ భవానీ దీక్ష యజ్ఞ సేవా సమితి గురు భవానీ కట్టా సురేష్ ఆధ్వర్యంలో ప్రతీ పౌర్ణమి లాగే అన్నప్రసాద వితరణ కార్య క్రమాన్ని సోమవారం నిర్వ హించారు. కార్యక్ర మంలో భక్తులు తోడేటి రాజేశ్వరీ, బుద్దె సరస్వతి, గుర్రాల కోటేశ్వరీ, వెలకంటి దివ్యజ్యోతి, తోటగిరి రాజేశ్వరీ, పోతరవేని మహేశ్వరీ, గోపి, పెగడ మంజూల, సతీష్, గూడేపు రమేష్, రాంబాబు రాజయ్య, రఘుపతి, సదానందం, వెంకటేష్ తదితరులున్నారు.

# పాఠశాలల్లో సికిల్‌సెల్ ఎనిమియా శిబిరాలు

గూడూరు, జూలై 3, ప్రభాతవార్త

జాతీయ సికిల్‌సెల్ ఎనిమియా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సోమవారం అయోధ్యాపురం పిహెచ్‌సి పరిధిలోని రెండు పాఠశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహించినట్లు వైద్యాధికారిణి యమున తెలిపారు. గూడూరు బాలికల ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల గురుకులంలో మూడు వైద్య బృందాలు ఈ శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో బాలికల ఉన్నత పాఠశాలలో 88 మందికి, కస్తూర్బా గురుకులంలో 49 మందికి సికిల్‌సెల్ ఎనిమియా పరీక్షలు నిర్వహించగా ఎవరు కూడా రక్తహీనత సమస్యను ఎదుర్కోవడం లేదని గుర్తించినట్లు తెలిపారు. ప్రతిరోజు మూడు పాఠశాలలను సందర్శించి మొత్తం 150 మందికి పరీక్షలు నిర్వహించడం లక్ష్యంగా ఇచ్చారని, దీని ప్రకారం శిబిరాల నిర్వహణ కొనసాగుతుందని వైద్యాధికారిణి తెలిపారు. శిబిరాలు విజయవంతం కావడానికి విద్యా సంస్థల వారు సహకరించాలని కోరారు. సోమవారం నాటి శిబిరాల్లో హెచ్ఇఒ లోక్యానాయక్, సూపర్‌వైజర్ సుమలత, హెచ్ఎ వాంకుడోతు సర్దార్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.






## బాబా గుడిలో గురుపూర్ణిమ వేడుక



గూడూరు, జూలై 3, ప్రభాతవార్త

గురు పౌర్ణమి సందర్భంగా స్థానిక షిరిడి సాయిబాబా మందిరంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి రోజు ఈ గుడిలో ప్రత్యేక వేడుకలు నిర్వహించడం గుడి ఆవిర్భావం నుండి ఆనవాయితీగా వస్తున్నది. ఈ క్రమంలో సోమవారం కూడా గురు పౌర్ణమి వేడుకను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే బాబాకు ఆలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పాలాభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు సాయిబాబా విగ్రహాన్ని అలంకరించి భక్తులకు విశిష్టదర్శనం ఏర్పాటు చేసారు. మధ్యాహ్న హారతి ఇచ్చి తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో కమిటీ చైర్మన్ రవీందర్‌రెడ్డితో పాటు కమిటీ సభ్యులు ఉప్పలయ్య, యాదగిరి, యుగేంధర్, భారతి, రాజమణి, ప్రభాకర్‌రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 12న గూడూరు మండల సభ

గూడూరు, జూలై 3, ప్రభాతవార్త

గూడూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 12న ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఒ రోజారాణి తెలిపారు. ఆరోజు ఉదయం 11 గంటలకు జరిగే ఈ మండల సభకు ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, సంబంధిత శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు. మండల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను ఈనెల 8 లోగా మండల పరిషత్ కార్యాలయంలో విధిగా అందజేయాలని కోరారు.

## ఈవీఎంలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి: జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య



ములుగు టౌన్ ప్రభాతవార్త:

ప్రతి ఈవిఎంను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణంలోని ఈవీఎం గోదాంలో రానున్న ఎన్నికల కోసం నిర్వహిస్తున్న ఈవీఎంల మొదటిస్థాయి తనిఖీని, ఈవీఎంలను భద్రపర్చే తీరును కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీని ఈవీఎంల గోడౌన్‌లోకి వెళ్లి ఈవీఎం బ్యాలెట్ యూనిట్, కంట్రోలింగ్ యూనిట్, వీవీ పాట్ యంత్రాలను మొదటి దశలో పరిశీలించారు. ఈవీఎంలను భద్రపరిచే గదిని, సమస్యలు తలెత్తిన ఈవీఎంలను వేరుగా భద్రపర్చే విధానాన్ని, భద్రతా సిబ్బంది నిబంధనలను, బ్యారికేడింగ్ విధానాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. వాటిల్లో ఏ దశలోనూ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వైవి గణేష్, ఎన్నికల విభాగం డిటీలు అనిస్, ఫాతిమా బేగం, మల్లేశ్వరరావు, చైతన్య, మమత పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ పాఠశాలకు మండల విద్యార్థులు ఎంపిక



గోవిందరావుపేట ప్రభాతవార్త:

రాష్ట్రంలోని పలు క్రీడా పాఠశాలలకు విద్యార్థులకు ఎంపికలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించినట్లు మండల విద్యాధికారి తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియకు మండలంలో వివిధ గ్రామాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఇందులో ఎంపికైన క్రీడాకారులను ఈనెల 9వ తేదీ నుండి 15వ తేదీ వరకు ములుగులో జిల్లాస్థాయిలో జరిగే ఎంపికకు పంపబడును కావున విద్యార్థులు తల్లిదండ్రులు గమనించగలరని స్థానిక ఎంఈఒ గొంది దివాకర్ తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో స్పోర్ట్స్ ఆఫీసర్ యాలం ఆదినారాయణ, పీడీలు మెడిశెట్టి సుధాకర్, కనకయ్య, కృష్ణ, పిఈటీలు దీప్తి, నరేష్ పాల్గొన్నారు.

## అటవీ హక్కు పత్రాలను పెసా గ్రామ సభల ద్వారా పంపిణీ చేయాలి

కన్నాయిగూడెం ప్రభాతవార్త:

మండలంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ అలం నగేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు హక్కు పత్రాలు పంపిణీ చేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. అలాగే ఆదివాసులకు ఉన్నటువంటి పెసా చట్టం, అటవీ చట్టం వివిధ చట్టాల గ్రామసభల ప్రకారం హక్కు పత్రాలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పోడు భూములకు హక్కు పత్రాల పంపిణీ పేరుతో బీఆర్ఎస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023 పోడు భూముల హక్కు పత్రాల పంపిణీ షెడ్యూల్ తెగ గ్రామాలలో పెసా చట్టం ప్రకారం ఆఫ్ ఆర్సి (ఎఫ్ఆర్‌సి) కమిటీల ఆధ్వర్యంలో జరగాలని అప్పుడే బిఆర్ఎస్ నిజమైన పాలన చేసినట్లు లేదంటే ఆదివాసులకు అన్యాయం చేసినట్లే అవుతుందని అన్నారు. ఆదివాసీలురా ఆలోచించండి మన చట్టాలను బ్రతికించండి అని పిలుపునిచ్చారు.

## గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**-కాంగ్రెస్, బీఆర్ఎస్ తోడుదొంగలు**

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్‌రెడ్డి**

**-మండల కేంద్రంలో బైక్ ర్యాలీ**



వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:

వెంకటాపూర్ మండలంలో ఉన్నా గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాషాయం జెండా ఎగరడం ఖాయమని, పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీని జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, విస్తారక్ నవీన్ తమిళ్, మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అవినీతిలో తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నాయని, ఆ పార్టీలకు ప్రజలు తగిన బుద్ది చెబుతారన్నారు. తప్పుడు పనులకు పాల్పడే ప్రతి ఒక్కరికి జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. భాగ్యనగరంలో ఈసారి కాషాయ జెండా ఎగరడం ఖాయమని, మోడీ ప్రధానిగా తొమ్మిదేళ్ల సుపరిపాలన రాష్ట్రంలోనూ సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక ఎన్నికల గెలుపుతో వాపును చూసి బలుపు అనుకున్న చందంగా వ్యవహరిస్తుందని, రాష్ట్రంలో పరిస్థితులు వేరుగా ఉన్నాయని గమనించాలన్నారు. ఈనెల 8న పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు వరంగల్ వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలికేందుకు ప్రజలు, బీజేపీ శ్రేణులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అల్లె శోభన్, రాకేష్‌రెడ్డి, కొత్త సురేందర్, కన్నబోయిన వీరేందర్, కాసర్ల సురేష్, ససుగోజు రమేష్, పైడాకుల మల్లేష్, మేకల రమేష్, గొల్లపల్లి రవి, శ్రీనివాస్, నాగేశ్వరరావు, బ్రహ్మచారి, సదానందం, సాంబయ్య, తిరుపతి, గిరిబాబు, అనిల్‌కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన బలరాంనాయక్

కేసముద్రం, జూలై 3, ప్రభాతవార్త

మండలంలోని ఇంటికన్నె ఎంపిటిసి సభ్యురాలు చెలగొల రజితవెంకటేష్ కుటుంబాన్ని మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్ సోమవారం పరామర్శించారు. ఎంపిటిసి రజిత మామయ్య చెలగొల పెద్దముత్తయ్య ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న బలరాంనాయక్ స్థానిక నాయకులతో కలిసి ఎంపిటిసి ఇంటికి వెళ్లి రజిత, వెంకటేష్ దంపతులను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముత్తయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్‌చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, ఉపసర్పంచ్ వెంకన్న, ఆర్ మల్లయ్య, వెంకటయ్య, ఉప్పలయ్య, శ్రీను పాల్గొన్నారు.



## అమీనాపురం సబ్‌సెంటర్‌ను కేసముద్రం పిహెచ్‌సికి మార్చాలి

కేసముద్రం, జూలై 3, ప్రభాతవార్త

అమీనాపురం వైద్య సబ్‌సెంటర్‌ను వెంటనే ఇనుగుర్తి పిహెచ్‌సి పరిధి నుండి కేసముద్రం పిహెచ్‌సి పరిధికి మార్చాలని హ్యూమన్‌రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ కోరారు. ఈమేరకు సోమవారం మహబూబాబాద్ కలక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌లో ఆయన వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ మాట్లాడుతూ కేసముద్రం మండల కేంద్రంలో కలిసిపోయి ఉన్న అమీనాపురం గ్రామంలో నిర్వహిస్తున్న వైద్య సబ్‌సెంటర్‌ను 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో నిర్వహిస్తుండడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. మండల కేంద్రంలో ఉన్న పిహెచ్‌సి పరిధిలోకి అమీనాపురం సబ్‌సెంటర్‌ను మార్చే విధంగా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్‌లో చేసిన ధరఖాస్తులో కోరినట్లు తెలిపారు. అంతేకాకుండా కల్వల, నారాయణపురం గ్రామాలలో సబ్‌సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్‌లతో కలిసి కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామ రైతులు గొడుగు సాయిలు, దొనికెల వెంకటయ్య, చిలువేరు రాజు, చెరుపల్లి కృష్ణయ్య, ఎర్రబెల్లి ఎల్లస్వామి అనే రైతులు వారి వ్యవసాయ భూముల వద్దకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని తద్వారా వ్యవసాయం చేసుకోవడం ఇబ్బందిగా ఉందని, అట్టి సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా లింగాలఘణపురం మండలం నాగారం గ్రామానికిచెందిన వెంకటేష్, నర్సయ్య భూమిని ఇతరులు అక్రమంగా పట్టా చేసుకున్నారంటూ ఆ పట్టాను రద్దుచేయాలని దరఖాస్తు చేసుకున్నారు. చీటూరు గ్రామానికిచెందిన గోలు ఎల్లమ్మ నిరుపేద మహిళ అని తనకు పెన్షన్ మంజూరు చేయాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నారు. నర్మెట మండలం ఇప్పలగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రత్నతండాకు బీటీ రోడ్డు మంజూరు చేయుటకు ధరావత్ రమేష్‌నాయక్ దరఖాస్తు చేసుకోగా, రఘునాథపల్లి మండలంకు చెందిన కోనోల్ల వెంకటేశ్వర్లు బీసీ కార్పోరేషన్ నుంచి రుణం మంజూరు చేయల్సిందిగా దరఖాస్తు చేసుకున్నారు. ఇలా వివిధ సమస్యలపై మొత్తం 70దరఖాస్తులు వచ్చాయని, అన్నింటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశామని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, డీపీవో రంగాచారి, జడ్పీ సీఈవో వసంత, సీపీఓ ఇస్మాయిల్, జిల్లా అధికారులు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# శృతిని ఆదర్శంగా తీసుకోవాలి..

పాలకుర్తి, జూలై 3 ప్రభాతవార్త : విద్యార్థిని విద్యార్థులు అందరూ శృతిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని గూడూరు గ్రామానికిచెందిన చెరుపల్లి శృతి నీట్‌ప రీక్షలో 454మార్కులు సాధించింది. జాతీయస్థాయిలో 9,292ర్యాంకు తెచ్చుకుంది. ఎస్సీ కేటగిరిలో ఎంబీబీఎస్ సీటు గ్యారంటీ, కానీ కనీస ఫీజు చెల్లించే ఆర్థిక స్థోమత లేని పేదరికం ఆమెను వెక్కిరించింది. తండ్రి చేసే మేస్త్రీ పని కూలీ సరిపోలేదు. తల్లిచేసే కూలీ తనపై చదువుల ఫీజుకు సరిపోవడం లేదు. తెచ్చుకున్న ర్యాంకు, వచ్చిన మార్కులకు సీటురాకపోవడంతో విషయం తెలుసుకున్న మంత్రి దయాకర్‌రావు వెంటనే స్పందించారు. ఆ చదువుల తల్లికి బాసటగా నిలిచి శృతిని, ఆమె తల్లిదండ్రులను హైదరాబాద్‌కు పిలిపించుకుని శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. శృతిని బగా చదివించిన ఆమె తల్లిదండ్రులను మెచ్చుకున్నారు. నీట్‌లో సత్తా చాటిన శృతికి వెంటనే ఆర్థికసాయం



అందచేశారు. ఆమె చదువు పూరనతయ్యే వరకు ఎర్రబెల్లి ట్రసున ద్వారా బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. తన నియోజకవర్గానికిచెందిన శృతి చూపిన గొప్ప ప్రతిభకు తానుసాయంగా ఉంటానని ఆయన తెలిపారు. తమకు బాసటగా నిలిచిన మంత్రి దయాకర్‌రావుకు రుణపడి ఉంటామని శృతి తల్లిదండ్రులు తెలియచేశారు.

# ప్రజల నుండి వినతులు స్వీకరించిన బల్దియా కమీషనర్

## పరిష్కారం నిమిత్తం అధికారులకు అందజేత



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి గ్రీవెన్స్ కార్యక్రమంలో నగరవాసుల నుండి బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన ఫిర్యాదులు స్వీకరించగా అట్టి ఫిర్యాదులను పరిష్కారం నిమిత్తం వివిధ విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. అందిన ఫిర్యాదులు విభాగాల వారిగా టౌన్‌ప్లానింగ్ 31, నీటి సరఫరా 14, హెల్త్‌అండ్ శానిటేషన్ 7, ఇంజనీరింగ్ 21, ఎలక్ట్రికల్ 2, రెవిన్యూ 12 విభాగాల వారీగా మొత్తం వినతులు 87గా ఉన్నతాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్‌యాదవ్, ఇంచార్జి అదనపు కమీషనర్ అనిసూర్ రషీద్, ఆర్‌ఎఫ్‌వో పాపయ్య, ఎస్‌ఈలు కృష్ణరావు, ప్రవీణ్‌చంద్ర, సిఎం హెచ్‌వో డా.రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, సిహెచ్‌వో శ్రీనివాసరావు, డీఎఫ్‌వో శంకరంలింగం, డిప్యూటి కమీషనర్‌లు జోనా శ్రీనివాస్‌రెడ్డి, ఎంహెచ్‌వో డా.జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ అభివృద్ధిలో ప్రభుత్వాలు వైఫల్యం

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి

భీమదేవరపల్లి జూలై3 ప్రభాతవార్త: మానవ అభివృద్ధిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదరి శ్రీనివాస్ ఆధ్దర్యంలో పల్లె ముచ్చట్లు కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రాష్ట్రాలలో పేద ప్రజలకు రేషన్ కార్డులు మంజూరు ఇప్పటి వరకు జరగలేదని నిత్యవసర వస్తువులు పెంచి మానవ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. రోడ్ల అభివృద్ధి కాదు మానవ అభివృద్ధికా పాటుపడాలని గతంలో వృద్ధ దంపతులకు వృధ్ధాప్య పించన్ ఉండా ఈ ప్రభుత్వాలు వృధ్దుల్లో ఒక్కరికే పెన్షన్ ఇచ్చి వృద్ధ దంపతుల్లో ఎవరైనా మరణిస్తే మరోకరికి మంజూరు చేయక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి కర్రె బిక్షపతి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మంచాల రమాదేవి, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్, సిపిఐ నాయకులు మంచాల తిరుపతి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రావుల తిరుపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలను పరిష్కరించాలి



మహబూబాబాద్, జూలై 3, ప్రభాతవార్త

ప్రజావాణిలో ప్రజలు అందించిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజలు అందించిన ధరఖాస్తులను స్వీకరించారు. డోర్నకల్ మండలం అమ్మపాలెంకు చెందిన వంకాయల అనిత కొత్తగా రేషన్‌కార్డు ఇప్పించాలని ధరఖాస్తు చేసుకున్నారు. జిల్లాకేంద్రంలోని గోపాలరావునగర్‌కు చెందిన బానోత్ అశోక్ గత 15సంవత్సరాలుగా జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఎక్సరె టెక్నిషియన్‌గా ఔటోసోర్సింగ్‌లో పనిచేస్తున్నానని జిల్లాకు మెడికల్ కాలేజి వచ్చినందున వేరేచోటకి బదిలీ కాకుండా ఐసియు విభాగంలో ఖాళీగా ఉన్న రెడియోగ్రాఫర్ పోస్టుకు బదిలీ చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాలలో స్వచ్ఛతపారామిటర్స్‌ను స్పెషల్ అధికారులు పరిశీలించాలన్నారు. పారిశుద్యం, మన ఊరు, మనబడి పనుల పురోగతిని పరిశీలించాలన్నారు. విద్యాశాఖ అధికారులు సంక్షేమ హాస్టల్స్, స్కూల్స్‌లలో విద్యార్థుల హాజరుశాతాన్ని మెరుగు పరిచేందుకు దృష్టి పెట్టాలన్నారు. ఆర్‌ఓఎఫ్‌ఆర్ పొడు భూముల పట్టాలు లబ్ధిదారులకు పంపిణీ సమర్ధవంతంగా నిర్వహించినందుకు జిల్లాలో 14,205 అభ్యర్థులు పాల్గొన్న గ్రూప్-4 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించినందుకు గాను జిల్లా అధికారులకు సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య ప్రణాళిక అధికారి సుబ్బారావు ఆధ్వర్యంలో 2021-22 జిల్లా అన్నిశాఖలకు సంబందించిన గణంకాల పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ కె.శశాంక, అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, డేవిడ్‌తో కలసి ఆవిష్కరించారు. ఈ గ్రీవెన్స్ సెల్‌లో డి.ఆర్.డి.ఒ సన్యాసయ్య, జెడ్పిసిఈవో రమాదేవి, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను సత్వరంగా పరిష్కరించాలి



ప్రభాతవార్త- హన్మకొండ: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ సమావేశ మందరింలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 118 ఫిర్యాదుల అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో డీర్డీవో శ్రీనివాస్‌కుమార్, డీఆర్వో వాసుచంద్ర, సీపివో సత్యనారాయణరెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా ప్రజావాణి పిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ధలితునికి ధలిత బంధు కెటాయించాలి

## ధళిత హక్కుల పోరాట సమితి

ఎల్కతుర్తి జూలై 3 ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రతి ధలితునికి ధలిత భందు కెటాయంచాలని ధళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం మండల తామశీల్దార్‌రు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా మండల అధ్యక్షులు నిమ్మల మనోహర్ మాట్లాడుతూ రాజకీయం జోక్యం లేకుండా గ్రామాలలో టిఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షులు చిన్న చిన్న లీడర్లు జోక్యం లేకుండా ధళిత భందు కెటాయించాలని గృహ లక్ష్మి కింద ప్రతి పేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేసి పది లక్షల రూపాయలు కెటాయించాలని డిమాండ్ చేశారు. అసైండ్ భూములు పేదలకు పంచి జివో నంబర్ 25ను సవరించాలని లేని పక్షంలో ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్మక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు పాతూరి వెంకన్న మాదిగ, జిల్లా సహాయ కార్యదర్శి శనిగరం రాజ్‌కుమార్, గడ్డం సంజీవ్, కర్తె మధుకర్, తౌటం గంగరాజు తదితరులు పాల్గొన్నారు.